18వ వసంతంలోకి..

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

ప్రకాశం | బాపట్ల

ఆదివారం 1 సెప్టెంబరు 2024 పేజీలు 8




# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

## ఎస్సీ బాలుర వసతి గృహంలో మంత్రి స్వామి తనిఖీలు

## పరిసరాల పరిశీలన, వార్డెన్ లేకపోవడంపై ఆగ్రహం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి శనివారం ఉదయం చీమకుర్తిలోని ఎస్‌సి బాయ్స్ వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసి వసతి గృహంలో పిల్లలకు కల్పిస్తున్న వసతులను, స్టోర్ గదిని, వంట గదిని, ఆహార తయారీకి వినియోగించే పదార్థాలు, ఆహార పదార్థాల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారంతో కూడిన అల్పాహారం, భోజనం అందించాలని మంత్రి, సిబ్బందిని మిగతా 3లో

## ప్రకాశంలో 90 శాతానికి పైగా పింఛన్లు పంపిణీ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకంలో భాగంగా సామాజిక భద్రత పెన్షన్లను శనివారం 90 శాతానికి పైగా పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. శనివారం తెల్లవారుజాము నుంచే జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపిలేని వర్షం కురుస్తున్నప్పటికీ అధికారులు పెన్షన్లు పంపిణీ చేశారు. ఒంగోలులోని ధారావారిపేట, సంతపేట, భాగ్యనగర్ మూడవ లైన్‌లో పెన్షన్ల పంపిణీలో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాతో పాటు డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ వసుంధర, కమిషనర్ వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.



## బాపట్లలో 85.53 శాతం పింఛన్ల పంపిణీ

బాపట్ల, మేజర్‌న్యూస్ : బాపట్ల జిల్లాలో శనివారం 85.53 శాతం పింఛను పంపిణీ చేసినట్లు కలెక్టర్ జె.వెంకట మురళి వెల్లడించారు. శనివారం ఉదయం నుంచే పెన్షన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభమైందని అధికారులు నేరుగా ప్రజల ఇళ్ళ వద్దకే వెళ్లి పెన్షన్ పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. బాపట్ల జిల్లా వ్యాప్తంగా 2,31,200 మంది పెన్షన్ దారులు ఉండగా వారిలో 1,97,753 మందికి పెన్షన్ పంపిణీ చేసినట్లు వెల్లడించారు. మిగిలిన వారికి సోమవారం పింఛను అందజేస్తామని ఆయన తెలియజేశారు.





దేవరాజుగట్టులో ఇంటింటికి తిరిగి పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, వైపాలెం ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు



గిద్దలూరులో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి



ఈతేరులో ఎమ్మెల్యే నరేంద్రవర్మ, ఎంపి కృష్ణప్రసాద్‌లు



ఒంగోలు ధారవారితోటలో ఫించన్లు పంపిణీలో ఎమ్మెల్యే జనార్ధన్, నూకసాని, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌లు

# జోరువానలో ఆగని 'ఎన్టీఆర్ భరోసా' పంపిణీ



కనిగిరి కాశిరెడ్డికాలనీలో ఫించన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి



చీరాలలో ఫించన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య



పేర్నమిట్ట 41వ డివిజన్‌లో పింఛను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్‌కుమార్



దర్శి శివాజీనగర్‌లో పింఛన్లు అందజేసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే పాపారావు

# నీలో మార్పు రాదా బాలినేని

## ఫ్రస్టేషన్‌లో ఏమి మాట్లాడుతున్నావో అర్థమవుతోందా
## ఐదేళ్ళ పాలనలో ఏం చేశావో ప్రజలకు చెప్పాలి
## తూతూ మంత్రంగా సిట్ విచారణ, డమ్మీలు అరెస్టు
## అసలైన భూ కబ్జాదారుల అంతు తేలుస్తాం
## మీడియాతో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్థన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: నువ్వు మారవా బాలినేని, ఫ్రస్టేషన్ లో నువ్వు ఏమి మాట్లాడుతున్నావో అర్థం అవుతుందా అని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిపై ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మండిపడ్డారు. శనివారం ఒంగోలులో పర్యటిస్తున్న ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజల చేతుల్లో ఘోర ఓటమి పాలైన బాలినేని ఫ్రస్టేషన్‌లోకి వెళ్లిపోయారన్నారు. ఆయన హైదరాబాద్‌లో కూర్చొని ఏమి మాట్లాడుతున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. పరువు నష్టదావా అంటూ కోర్టు నోటీసుల పంపిస్తున్నారని, ఆ నోటీసులు అవేమి చేయలేవని స్పష్టం చేశారు. మొదటి నుండి మేము విషయంపైనే పద్ధతిగా మాట్లాడామే తప్ప, వేరే విధంగా మాట్లాడలేదన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా వైసిపి పాలనలో ఒంగోలులో భూ కబ్జాలు జరిగాయి. ఆనాడు సిట్ వేసినా మిగతా 3లో



# భారీ వర్షాలు, వరదలపై అధికారులతో మంత్రులు సమీక్ష





ఒంగోలు, మేజర్‌న్యూస్: భారీ వర్షాలు, వరదలపై అధికారులతో శనివారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సమీక్షించారు. జిల్లా ఎస్పీ, కలెక్టర్, రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల, సంక్షేమ వసతి గృహాల ఉన్నతాధికారులతో మాట్లాడారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. గురుకుల పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. అత్యవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రావద్దని జిల్లా ప్రజలకు మంత్రి విజ్ఞప్తి చేశారు. అధికారులంతా అందుబాటులో ఉండాలని, ప్రజలకు ఏ ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు.

### విద్యుత్తు అధికారులు అప్రమత్తంగా ఉండాలి


ఎడతెరపిలేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, ప్రమాదాల నివారణపై అధికారులు దృష్టి సారించాలన్నారు. భారీ వర్షాలు, తుఫానుల సమయంలో విద్యుత్ శాఖ అధికారులపైనే ఉన్నత బాధ్యత ఉంటుందని, దానికి అనుగుణంగా పని చేయాలన్నారు. సీఎంతో టెలీకాన్ఫరెన్స్‌లో మాట్లాడిన మంత్రి బాపట్ల జిల్లాలో పరిస్థితిని మంత్రి వివరించారు.

## ప్రతి ఒక్కరూ పొగాకు వాడకాన్ని అరికట్టాలి: అసోసియేట్ డీన్ డిడి స్మిత్




బాపట్ల, మేజర్‌న్యూస్: డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో టొబాకో యూత్ క్యాంపెయిన్ 2.0 ప్రోగ్రాం అసోసియేట్ డీన్ డాక్టర్ డిడి స్మిత్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిడి స్మిత్ మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ పొగాకు వాడకాన్ని అరికట్టాల ని వాటి వల్ల కలిగే అనర్ధాలు అవగాహన కలిగి ఉండాలని పొగాకును సిగరెట్, గుట్కా రూపంలో తీసుకోవటం వలన నోటి క్యాన్సర్ శ్వాసకోశ వ్యాధులు గుండె జబ్బులు మెదడు వ్యాపు జబ్బు ఇలాంటి రోగాల బారిన పడతారని వివరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కే లావణ్య విద్యార్థులచే పొగాకు వాడటం దాని వలన వచ్చే రోగాల గురించి ప్రతిజ్ఞ చేయించారు.డాక్టర్ జి.రవిబాబు, డాక్టర్ కె వి ఎస్ రామిరెడ్డి, డాక్టర్ ఎస్ విష్ణువర్ధన్, డాక్టర్ రత్నరాజు, డాక్టర్ బి రాజ్ కిరణ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ డి విజయ్ కుమార్, డాక్టర్ కె లావణ్య, ఓ ఎస్ ఏ ఎన్ అశోక్ కుమార్ ఇంజనీరింగ్ విద్యార్థులు, బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నిజాంపట్నం హార్బర్ లోని 3వ నెంబర్ ప్రమాదసూచిక ఎగురవేత



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: బంగాళాఖాతంలో ఏర్ప డిన అల్పపీడనం వాయు గుండంగా మారటంతో వచ్చిన సమాచారం మేరకు నిజాంపట్నం హార్బర్ లోని మూడవ నెంబర్ ప్రమాదవ సూచిక ఎగురవేసినట్లు ఇంచార్జ్ కన్జర్వేటర్ మోకా రామారావు శనివారం తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సముద్రంలోనికి బోట్లు వేటకు వెళ్ళరాదని ఎవరైనా వేటకు వెళ్లి ఉంటే వడ్డుకు చేరాలని ఆయన తెలి పారు. అయితే నిజాం పట్నం లోనే శ్రీ కనకదుర్గమ్మ అమ్మ వారి సంబరాలకు బోట్లన్నీ గత నాలుగు రోజులు నుండి వేటకు వెళ్లలేదని బోట్లన్నీ హార్బర్ లోనే నిలిచి ఉన్నట్లు ఎఫ్ డి ఓ కిషోర్ రెడ్డి తెలిపారు.







# జోరు వానలో తడవని సంకల్పం







బాపట్ల, మేజర్‌న్యూస్: నిరుపేదలైన అభాగ్యులను ఎన్టీఆర్ భరోసా పింఛన్ తో ప్రభుత్వం ఆదుకుంటుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం నగదు పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి శనివారం బాపట్లలో లాంఛనంగా ప్రారంభించారు. ఉదయం 6 గంటలకు భీమావారిపాలానికి చేరుకుని జోరున కురుస్తున్న వర్షంలోనే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నగదు అందించారు. నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. మారిశెట్టి శంకరరావుకు వృద్ధాప్య పింఛన్ నగదు అందించారు. జి నాగేశ్వరమ్మ కు వృద్ధాప్య పింఛన్ ఇచ్చారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా మీకు నెల మొదటి రోజే పింఛన్ నగదు ప్రభుత్వం అందిస్తుందని వారికి హామీ ఇచ్చి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.జోరున వర్షం కురిసినప్పటికీ, విపత్తు వచ్చినా లబ్ధిదారులకు సకాలంలో పింఛన్ పంపిణీ చేస్తామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఒకటవ తేదీ ఆదివారం సెలవు దినం రావడంతో సచివాలయం ఉద్యోగుల ంతా ముందు రోజే నగదు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ జిల్లా వ్యాప్తంగా సచివాలయాల సిబ్బంది పింఛన్ పంపిణీలో నిమగ్నమయ్యారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిఆదేశాల మేరకు వర్షంలో సైతం పింఛన్ పంపిణీ సమర్థంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. లబ్ధిదారుల బ్యాంకు ఖాతా టలోకి పింఛన్ నగదు వేస్తే దివ్యాంగులు, వృద్ధులు ఇబ్బందులు పడతారని సీఎం గుర్తించి నేరుగా నగదు అందించాలని ఆదేశించినట్లు చెప్పారు. జోరున కురుస్తున్న వర్షంలో తెల్లవారుజామునే లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్ నగదు ఇస్తుంటే లబ్ధిదారులు ఎంతో సంతోషిస్తున్నారని తెలిపారు. జిల్లాలో రెండు లక్షల 31 వేల రెండు వందల మంది లబ్ధిదారులకు రూ.96.24 కోట్ల నగదు పంపిణీ చేస్తున్నామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ నగదు పంపిణీ కార్యక్రమం సమర్థంగా కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి వై పిచ్చిరెడ్డి, బాపట్ల మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్, బాపట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ జిట్టా ప్రమీలారాణి, జనసేన నాయకులు కారుమూరి ఆంజినేష్, బిజెపి పట్టణ అధ్యక్షుడు మామిడి రమేష్, తెదేపా నాయకులు శీలం శ్రీనివాస రావు, స్థానిక కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ తెలుగు సినిమా కవులు ఆరుద్ర, రాజశ్రీ జయంతి సభ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆరుద్ర తెలుగు సినిమా సాహిత్య రంగంలో అంత్యప్రాసల ఆరుద్ర గా ప్రసిద్ధి గాంచరని రావూరి నరసింహ వర్మ తెలియ జేశారు.సాహితీ భారతి ఆధ్వర్యంలో బాపట్ల జమేదార్ పేట లోని సాహితీ భారతి కార్యలయంలో 31 ఆగస్టు న జరిగిన ఆరుద్ర, రాజశ్రీ ల జయంతి సభకు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు. ఆరుద్ర దాదాపు వేయి సినిమాలకు నాలుగువేల పాటల వరకు రచించి తెలుగు సాహితీ ప్రియులను అలరించారన్నారు. ప్రజా కవి వైద్య విద్వాన్ డాక్టర్ ఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరుద్ర శ్రీరామ నామాలు శతకోటి, రాయినైనా కాకపోతిని, గాంధీ పుట్టిన దేశమా ఇది, ఎదగడాని కెందుకురా తొందర వంటి అద్భుత గీతాలు రచించారని తెలియజేశారు. మర్రి మాల్యాద్రి రావు మాట్లాడుతూ ఆరుద్ర సమగ్ర ఆంధ్ర సాహిత్యం అనే ఒక మహోన్నత సాహిత్య నిధిని తెలుగువారికి అందించారని ప్రశంసించారు. ఆదం షఫీ మాట్లాడుతూ నేడు రాజశ్రీ 90 వ జయంతి అని, వారి అసలు పేరు ఇందుకూరి రామకృష్ణం రాజు అని అన్నారు. వారు ఎక్కడో దూరాన కూర్చున్నావు, జీవితమంటే అంతులేని ఒక పోరాటం, కురిసింది వాన నా గుండెలోన, మామ చందమామ, అమ్మ అన్నది ఒక కమ్మని మాట, ఇదే నా మొదటి ప్రేమలేఖ, నన్ను ఎవరో తాకిరి, వంటి ప్రజాదరణ పొందిన పాటలెన్నో రచించారని తెలియజేశారు. ఈ సభలో కస్తూరి శ్రీనివాసరావు, ఎం జాకబ్, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, కాళిదాసు, పువ్వాడ వెంకటేశ్వర్లు తదితరులు ఆరుద్ర, రాజశ్రీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

# పల్లె నిద్రతో పోలీస్ ప్రజలకు మరింత చేరువ




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి ఎస్సై ఆపై స్థాయి పోలీస్ అధికారులు వారి పరిధిలోని గ్రామాలలో పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని పరిస్థితులు, అసాంఘిక కార్యకలాపాల గురించిన సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. నూతన చట్టాలు, సైబర్ నేరాలు, రోడ్డు భద్రత నియమాలు తదితర విషయాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.అడిషనల్ ఎస్పి టి.పి.విఠలేశ్వర్, ఏఆర్ డిఎస్పి ఎస్.చంద్రమోహన్, బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కే.గంగాధర్ రావు లతో కలిసి బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కంకటపాలెం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించినారు. స్థానిక ప్రజలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి వారికి ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాల గురించి వాటి బారిన పడకుండా అప్రమత్తంగా వ్యవహరించవలసిన తీరును గురించి అవగాహన కల్పించారు. బాపట్ల డిఎస్పి జి.రామాంజనేయులు సైతం పాండురంగాపురం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ జిల్లా పోలీస్ అధికారులు నిర్వహిస్తున్న పల్లె నిద్ర కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల పరిధిలో ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీస్ శాఖ చర్యలు తీసుకునేందుకు గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే పోలీస్ అధికారుల దృష్టికి తీసుకొని రావాలన్నారు. ఆ సమస్యల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అసాంఘిక కార్యకలాపాల గురించిన సమాచారాన్ని, చెడు నడత కలిగిన వ్యక్తులు, కొత్త వ్యక్తుల యొక్క కదలికలను గురించిన సమాచారం పోలీస్ శాఖకు తెలియపరచాలన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ పండుగ



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ విధి నిర్వహణలో వర్షం అడ్డంకి కాదని ఒక్కరోజు ముందుగానే పింఛన్ పండుగ చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రమైన నిజాంపట్నంలో నాలుగు సచివాలయల పరిధిలో ఉన్న అర్హులైన పింఛన్దారులకు టిడిపి సీనియర్ నాయకులు నాయుడు గోపి, పీతా సాయి బాబు, లంకె మీరయ్య, కన్నా మీరయ్య, మోపిదేవి నవీన్, కార్యక ర్తలు, సచివాలయ సిబ్బంది కలిసి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గ్రామంలోని ప్రతి ఇంటి తలుపు తట్టి లబ్ధిదారులకు ఒక్కరోజు ముందే పింఛన్ పంపిణీ చేశారు. ఈ సందర్భ ంగా పింఛన్ తసుకున్న లబ్ధిదారులు మరియు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అలాగే మండలంలో 15 గ్రామపంచాయతీలలో ఆ గ్రామాలలో ఉన్న టిడిపి నాయకు లు, సచివాలయ సిబ్బందితో కలిసి ఎన్టీ ఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేశారు.

## నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న బాపట్ల జిల్లా స్పెషల్ ఆఫీసర్



కొల్లూరు, మేజర్‌న్యూస్: కురుస్తున్న అధిక భారీ వర్షాల కారణంగా శనివారం కొల్లూరు మండలంలోని, పెసరలంక, పెదలంక గ్రామాలలో బాపట్ల జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఎండి శేషగిరి బాబు పర్యటించారు. ఈ సందర్భంగా కృష్ణానది వరద నీటి ప్రవాహాన్ని అరవింద వారధి వద్ద నీటి ప్రభావాన్ని పరిశీలించారు.

# వర్షాల ప్రభావంతో నీట మునిగిన నాట్లు వేసిన పొలాలు



నిజాంపట్నం,మేజర్‌న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోని వాయుగుండం గా మారడంతో గత రెండు రోజులు నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండలంలోని పంట వేసినపొలాలు నీట మునిగి చెరువులల తలపిస్తున్నాయి. నిన్నటి వరకు పొలాలకు నీరు అందక రైతులు కలత చెందుతున తరుణంలో ఈ భారీ వర్షాల కారణంగా పొలాలు నీట మునిగటంతో పూర్తిగా దెబ్బతిం టాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉంటే మండల పరిధి గ్రామాలలో విశ్వ జ్వరాలు విజృంభించి ప్రతి కుటుంబంలో ఒకరు లేక ఇద్దరు కి జ్వరాలు వస్తున్నాయని ఈ వర్షం ప్రభావం తో గ్రామాలలో నీరు నిల్వ చేరి దోమలు విపరీతంగా పెరిగి మనుషులపై ప్రభావం చూపుతాయని దీంతో గ్రామ ప్రజలకు విశ్వ జ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నా యని వైద్య అధికారులు చెబుతున్నారు. పంచాయితీ అధికారులు స్పందించి గ్రామాలలో రోడ్లపై, కుంటలలో ఉన్న నీటిని ఎప్పటికప్పుడు బయటికి పంపే చర్యలు చేపట్టి దోమల మందుతో గ్రామాలలో పాగింగ్ చేపట్టే చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుచున్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి





**మొదటి పేజీ తరువాయి** ఆదేశించారు. నిల్వ ఉన్న ఆహార పదార్దాలను ఎట్టి పరిస్థితులలోనూ విద్యార్థులకు వడ్డించవద్దన్నారు. విద్యార్థినీ, విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. వార్డెన్ లేకపోవడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వసతి గృహంలో పారిశుద్ధ్య ఏర్పాట్లను, మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో వసతి గృహాల్లో అతిసార వ్యాధులు రావడం చూస్తావున్నామన్నారు. హెల్త్ కార్డ్ సిస్టమ్‌ను తీసుకొచ్చి వసతి గృహాల్లో వున్న పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం వసతి గృహాల నిర్వహణకు నిధులు మంజూరు చేయలేదని, ఈ వసతి గృహానికి మరమత్తులు చేపట్టాల్సిన అవసరం వుందని, త్వరలో మరమ్మతులు చేపట్టుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. విద్యార్థులు సమస్యలు ఏమి చెప్పలేదన్నారు. కానీ చిన్న చిన్న సమస్యలు తాను గమనించానని వాటిని పరిష్కారించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. సిబ్బంది టైంకి రాలేదని వారిపై చర్యలు తీసుకోమని అధికారులకు ఆదేశించడం జరిగిందని మంత్రి తెలిపారు. మంత్రి వెంట సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు లక్ష్మా నాయక్ పాల్గొన్నారు.





# పోలీస్ సంక్షేమానికి పెద్ద పీట

## పోలీస్ వెల్ఫేర్ క్లినిక్‌లో ఈసీజీ మిషన్‌ను ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పోలీసు సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీస్ వెల్ఫేర్ క్లినిక్‌లో శనివారం కొత్త ఈసీజీ మిషన్‌ను ఎస్పీ ఏర్పాటు చేసినారు. ఈ క్లినిక్ లో రిసెప్షన్ కౌంటర్, ఫస్ట్ ఎయిడ్ కిట్, డాక్టర్ రూమ్, ఇన్వార్డ్ పేషెంట్ రూమ్, డ్రగ్స్ సబ్ స్టోర్ రూమ్, ఇతర గదులను పరిశీలించారు. క్లినిక్ డాక్టర్లతో ఎస్పీ మాట్లాడి వారికి పలు సూచనలు మరియు సలహాలు అందచేసినారు. సిబ్బంది హెల్త్ ప్రొఫైల్ ను ఐప్యాడ్‌లో అప్లోడ్ చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు నిరంతరం పని బత్తిడిలో పడి ఆరోగ్యంపై శ్రద్ధ చూపటం లేదని, అందరూ తరచూ వైద్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు.

మనం ఆరోగ్యంగా ఉన్నప్పుడే సక్రమంగా విధులు నిర్వహించవచ్చన్నారు. నిత్యం విధినిర్వహణలో నిమగ్నమైన సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామన్నామని, పోలీస్ కుటుంబాలకు సిబ్బందికి మెరుగైన మరియు ఉచిత వైద్యం అందించాలనే సదుద్దేశ్యంతో ఈసీజీ మిషన్‌ను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏఎస్పీ అశోక్ బాబు, పోలీస్ యూనిట్ డాక్టర్ భానుమతి, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, సీతారామరెడ్డి, ఎఆర్ ఎస్సై లు, సిబ్బంది పాల్గొన్నారు.

# నీలో మార్పు రాదా బాలినేని

**మొదటి పేజీ తరువాయి** పెద్దగా ఉపయోగం లేదు. అసలైన దోషులను వదిలిపెట్టి తూతూ మంత్రంగా సిట్‌ను పక్కదారి పట్టించారని అన్నారు. సుమారు 200 మందికిపైగా కేసులు నమోదయ్యాయని, ఆ కేసుల దర్యాప్తు, విచారణ, అందులో దోషులు ఏమైయ్యారని ప్రశ్నించారు. పూర్తిస్థాయిలో బాలినేని ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. సిట్‌లో ఆనాడు డమ్మీలు అరెస్టు చేసి చూపించారని, అసలైన భూ కబ్జాదారులు బయట దర్జాగా తిరిగే పరిస్థితులు ఉన్నాయన్నారు. అందుచేతనే టిడిపి, జనసేన, బిజెపి నేతలు వారి అధినేతల ఆదేశాలతో ఒంగోలులో అసలైన భూ కబ్జాదారులు అరెస్టు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రిని వినతి అందిస్తున్నారన్నారు. అంతే కాని రాజకీయ ఉద్దేశ్యం లేదన్నారు. నువ్వు ఏ పార్టీలో చేరితే మాకేంటి, సిట్ విచారణ న్యాయబద్ధంగా, నిక్కాసుగా జరగాలి, భూ బాధితులకు న్యాయం జరగాలన్నదే మా ధ్యేయం అని తెలియజేశారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలు తరలింపు



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఆలకూరపాడు పంచాయతీ పరిధిలోని పాత పుల్లారెడ్డి పాలెం గ్రామానికి చెందిన 25 మందిని ఆలకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తరలించినట్లు తహసిల్దార్ ఆంజనేయులు తెలిపారు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం వలన గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలకు ఎలాంటి



ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలో భాగంగా పాత పుల్లారెడ్డి పాలెం గ్రామానికి చెందిన గ్రామస్తులను ఆలుకూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తరలించి వారికి భోజన వసతి ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ ఆంజనేయులు తెలిపారు. మండలంలోని అనంతవరం, తాళ్లపాలెం, కేసుపాలెం, పసుపుదురు, వెలగపూడి గ్రామ ప్రజలకు ఎలాంటి విపత్తు సంబంధించిన వెంటనే స్పందించుటకు ఆయా గ్రామాలలో అధికారులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తీర ప్రాంత గ్రామాల ప్రజలు భారీ వర్షాల రీత్యా అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు.







# నగరంలో కమిషనర్ వెంకటేశ్వరరావు విస్తృత పర్యటన

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు శనివారం ఒంగోలులో విస్తృతంగా పర్యటించారు. ముందుగా వేకువజామున శానిటేషన్ డివిజన్‌ను సందర్శించారు. కార్మికులు ఎవ్వరైతే గైర్హాజరు అయ్యారో వారి నుండి వివరణ తీసుకోవాల్సిందిగా శానిటరీ ఇన్స్పెక్టర్‌ను ఆదేశించారు. కార్మికులతో ముఖాముఖీ మాట్లాడారు. అనంతరం ఎస్ఎస్ ట్యాంకు, రెడ్డి హాస్టల్ వెనుక పక్క కాలువను ఆక్రమించిన పైపులను వేసి ప్రధాన కాలువ నుండి మరుగునీరు పోకుండా చేయుట వలన ఇళ్లలోకి మురుగు నీరు వస్తుందన్న ఫిర్యాదు మీరకు అక్కడ సందర్శించారు. ఆక్రమణను తొలగించి మురుగు నీరు వెళ్లే విధంగా చూడాలని సూచించారు.

ప్రస్తుతం భారీ వర్షాలు పడుతున్న క్రమంలో మున్సిపల్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ సూచించారు.

## తుఫాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సోమరౌతు అనురాధ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింతగా తీవ్ర రూపం దాల్చే ప్రమాదం ఉన్న నేపథ్యంలో వేమూరు నియోజకవర్గ ప్రజలు, ముఖ్యంగా కృష్ణా నది పరివాహక ప్రాంత లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గుంటూరు ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరౌతు అనురాధ కోరారు.శనివారం భట్టిప్రోలు విలేకరులతో ఆమె మాట్లాడుతూ మాగాణి భూముల్లో వరి పైర్లు వెదజల్లి ఎక్కువ రోజులు కాకపోవటంతో భూముల్లో నీరు చేరే ప్రమాదం ఉన్న నేపథ్యంలో నీరు బయటకు తీసే ప్రక్రియను రైతులు చేపట్టాలన్నారు.సామూహికంగా రైతులు సమిష్టిగా మురుగు కాలువలకు భూములలోని నీరు వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కృష్ణానది లంక గ్రామాలలోని పల్లపు ప్రాంత ప్రజలు ప్రభుత్వ అధికారులకు సహకరించి వారి సూచనలను పాటించాలన్నారు. వేమూరు అసెంబ్లీ శాసనసభ్యులు నక్కా ఆనందబాబు సూచనలమేర అధికారులు అప్రమత్తమై లోతట్టు ప్రాంత ప్రజలకు పలు సూచనలు సలహాలు ఇవ్వనున్నట్లు ఆమె పేర్కొన్నారు.గత ఐదు సంవత్సరాల కాలంలో మన మెరుగని రీతిలో కూటమి ప్రభుత్వం వృద్ధాప్య, వితంతు,వికలాంగ పింఛన్లు 31వ తేదీన ఇవ్వటం అవ్వ-తాతల మో ములో చిరునవ్వులు వెల్లివిరిశాయన్నారు. మునుము ందు రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజారంజక పాలన సాగిస్తుందని అనూరాధ ఆశాభావం వ్యక్తం జేశారు.

## అన్న క్యాంటీన్‌కు రూ.20 వేలు విరాళం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రశాంతి నగర్‌లో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని పట్టణానికి చెందిన అన్నపూర్ణ హెూటల్ యజమానులు ఆవులమంద శ్రీనివాసులు, రాయల రామాంజినేయులు మర్యాదపూర్వకంగా కలిసి అన్న క్యాంటీన్‌కు తమ వంతు సహకారంగా రూ.20 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యేకి అందచేశారు. ఈ సందర్భంగా వారికీ ఎమ్మెల్యే అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బిల్లా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని పొగాకు వేలం కేంద్రాన్ని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శనివారం సందర్శించారు. పొగాకు రైతులకు కల్పిస్తున్న ధరల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా చూడాలని అధికారులకు సూచించారు.

# వానలపై జిల్లా ఎస్పీ ఫోకస్



బాపట్ల, మేజర్‌న్యూస్: బ్రిడ్జిలు, కల్వర్టుల పై వరద నీరు ప్రవహిస్తుంటే వాటిని దాటి వెళ్లే ప్రయత్నం చేయవద్దని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రజలను విజ్ఞప్తి చేసినారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారిందని అర్ధరాత్రి విశాఖ పట్నం - గోపాల్పూర్ మధ్య కళింగపట్నంకు దగ్గరలో తీరం దాటే అవకాశం వుందని, దీని ప్రభావంతో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశం వుంటుందని వాతావరణ శాఖ తెలపడంతో ఎస్పీ జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినారు.జిల్లాలో ఉధృతం గా ప్రవహించే అవకాశం ఉన్న కాలువలు, వాగులు, నదుల పరిసర ప్రాంతాలలో, కల్వర్టుల పై వరద నీరు ప్రవహిస్తున్న ప్రదేశాలలో, లోతట్టు ప్రాంతాలలోని పరిస్థి తుల గురించిన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించుకోవాలన్నారు. ఆ ప్రదేశాలలో ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగిన భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. వాగులు వంకలు పొంగి కల్వర్టుల పై నుండి ప్రమాద స్థాయిలో నీరు ప్రవహిస్తున్నయడల వాహన రాకపోకలు జరుగకుండా భద్రత ఏర్పాట్లు తీసుకోవాలన్నారు. జిల్లాలో గత రెండు రోజులుగా విస్తృతంగా వర్షాలు కురుస్తున్నాయని, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. దానిని దృష్టిలో పెట్టుకొ ని ఇతర శాఖల ప్రభుత్వ అధికారులను సమ న్వయం చేసుకుంటూ ప్రజల కు ఇబ్బందులు ఎదురైన పుడు వారికి సహాయ సహకారాలు అందించడానికి ఎల్ల వేళ లా సంసిద్ధంగా ఉండాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికా రులను ఆదేశించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారిందన్నారు. విశాఖపట్నం - గోపాల్పూర్ మధ్య కళింగపట్నంకు దగ్గరలో రాత్రికి తీరం దాటే అవకాశం వుందని, దీని ప్రభావంతో జిల్లాలో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. గత రెండు రోజులుగా జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాల కారణంగా కాలువలు, వాగులు, నదులు ప్రమాద స్థాయిలో ప్రవహిస్తున్నాయని లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే వారు అప్రమత్తం గా ఉండాలన్నారు.లోతట్టు ప్రాంతాలలో, వరద ముం పునకు గురవడానికి అవకాశం ఉన్న ప్రదేశాలలో నివా సం ఉండే ప్రజలు ప్రభుత్వం సూచించిన పునరావాసల లోకి వెళ్లాలన్నారు. వీలైనంతవరకు దూరప్రాంత ప్రయా ణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. బ్రిడ్జిలు కల్వర్టులు వరద నీరు ప్రవహిస్తుంటే వాటిని దాటి వెళ్లే ప్రయత్నం చేయవద్దన్నారు. ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలన్నారు. ప్రజలు ప్రమాదాలకు గురికాకూ డదనే ఉద్దేశంతో పోలీసులు సూచించే సూచనలు తప్ప నిసరిగా పాటించాలన్నారు. ప్రజలు పోలీసుల తక్షణ సహాయం కొరకు డయల్ 100/112 (లేదా) స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని ఎస్పీ తెలిపారు.

# కలసి పనిచేసిన మధురానుభూతులు పదిలం: కలెక్టర్

బాపట్ల మేజర్ న్యూస్: రెవిన్యూ శాఖకు ఒక వనరుగా జిల్లా సంయుక్త కలెక్టర్ సుబ్బారావు పనిచేశారని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం స్థానిక కలెక్టరేట్ లో శనివారం జరిగింది. జిల్లా కలెక్టర్ జే వెంకట మురళి, బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, బాపట్ల, చీరాల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, ఎం. ఎం కొండయ్యలు కలిసి జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, ఆయన సతీమణి పద్మలతలకు శాలువలు కప్పి పుష్పమాలలు, జ్ఞాపికలతో సన్మానించారు. జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, ఇతర జిల్లాల నుంచి వచ్చిన ఉప కలెక్టర్లు ఆయనను ఘనంగా సత్కరించారు. బాపట్ల జిల్లాలో కలిసి పనిచేసిన మధురానుభూతులు పదిలంగా ఉంటాయని జిల్లా కలెక్టర్ చెప్పారు. చెరగని చిరునవ్వుతో చురుకుగా పనిచేయడం జెసికి ఆభరణం లాంటిదన్నారు. 30 ఏళ్ల కుర్రాడిలా బాపట్ల జిల్లాలో జిల్లా సంయుక్త కలెక్టర్ గా పనిచేశారని అభినందించారు.



అందరికీ సుపరిచితులుగా విధి నిర్వహణలో సమర్ధంగా పనిచేశారన్నారు. విధి నిర్వహణ, కుటుంబం, మరోవైపు బంధుమిత్రులతో సత్సంబంధాలు కలిగి ఉండటం శుభ పరిణామం అన్నారు. మంచి అధికారి లేకపోవడం బాధాకరమేనని, ఉద్యోగ విరమణ ప్రతి ఉద్యోగికి అనివార్యమేనన్నారు. పనిచేసిన ప్రతి ప్రాంతంలో మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నారని, ఆయన భావి జీవితం సంతోషంగా ఉండాలని కోరారు. అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ జెసి సుబ్బారావు విధి నిర్వహణలో ఉద్యోగులందరికీ స్ఫూర్తిగా నిలిచారని బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ చెప్పారు. 37 సంవత్సరాల సుదీర్ఘ అనుభవంతో రెవెన్యూ శాఖలో అనేక మైలురాళ్లను అధిగమించారన్నారు. 30 ఏళ్లుగా తనకున్న పరిచయా లను ఆయన మననం చేసుకున్నారు. చిరునవ్వుతో పలకరించడం, సమస్యలతో వచ్చిన వారికి పరిష్కారం మార్గం చూపడం ఆయన నైజం అన్నారు. విధులలో చివరి రోజున వృద్ధులకు పింఛన్ పంపిణీ చేసిన తదుపరి ఉద్యోగ విరమణ పొందడం అభినందనీయమన్నారు. బాపట్ల జిల్లాలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు అన్నారు. ఉద్యోగంలో ఉన్నంతవరకు అధికారులు, ప్రజాప్రతినిధులు అందించిన సేవలు, సహకారం ఎన్నటికీ మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డిఓ జి రవీందర్, డిప్యూటీ కలెక్టర్ల రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు ధర్మచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి విశ్వేశ్వర నాయుడు, రెవెన్యూ అసోసియేషన్ అధికారులు, వివిధ జిల్లాల నుంచి డిప్యూటీ కలెక్టర్లు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గిద్దలూరును ఆదర్శ నగర పంచాయతీగా తీర్చిదిద్దాలి: ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిద్దలూరు పట్టణాన్ని ఆదర్శ నగర పంచాయతీగా తీర్చిదిద్దాలని ముఖ్యంగా పట్టణంలో పచ్చదనానికి శ్రీకారం చుట్టి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, వర్షాకాలం కావడంతో వీధుల్లో పరిశుభ్రతకు



ప్రాధాన్యతనిస్తూ ఎప్పటికప్పుడు వీధులను పరిశుభ్రం చేయాలని, పట్టణంలోని సగిలేరు వాగు పరివాహక ప్రాంత ప్రజల రక్షణకు రిటైనింగ్ వాల్ ను అతి త్వరలోనే పూర్తి చేస్తామని, అదే విధంగా రాచర్ల రైల్వే గేట్ వద్ద వాహనదారులు ఎదుర్కొనుచున్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని గిద్దలూరు పట్టణంలో అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం అన్నీ విధాలుగా సహ కారం అందిస్తుందని అందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పం చాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య కమిషనర్ డి.వెంకటదాసు, పట్టణ కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్స్, నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పదవి విరమణ సత్కారం



బాపట్ల, మేజర్‌న్యూస్: సుదీర్ఘకాలంపాటు పోలీస్ శాఖకు సేవలు అందించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి కొనియాడారు.శనివారం పదవి విరమణ పొందిన ఎ.ఎస్.ఐ 1445 పి.ఆనంద్ బాబు, సీనియర్ అసిస్టెంట్ ఇ.వి.ఎస్.ఎన్ కిషోర్ లను జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో వారి కుటుంబసభ్యుల సమక్షంలో ఎస్పీ పూలమాల వేసి దుశ్శాలువాతో ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఎ.ఎస్.ఐ 1445 పి.ఆనంద్ బాబు 1989వ సంవత్సరంలో ఏఆర్ కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలోకి ప్రవేశించారు. సివిల్ కానిస్టేబుల్ గా కన్వర్షన్ అయినారు. 35 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించారు. ఏఎస్ఐ గా చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ శనివారం ఉద్యోగ విరమణ పొందారు. సీనియర్ అసిస్టెంట్ ఇ.వి.ఎస్.ఎన్ కిషోర్ 1993 వ సంవత్సరంలో ఏపీపీఎస్సీ గ్రూప్ ఐఐబి ద్వారా ఉమ్మడి గుంటూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో క్లార్క్ గా సేవలను మొదలు పెట్టినారు. గతంలో గుంటూరు జిల్లాలోని పలువురు ఎస్పీల వద్ద, గుంటూరు రేంజ్ ఐజి



వద్ద సీసీ గా విధులు నిర్వహించినారు. బాపట్ల నూతన జిల్లా ఏర్పడినప్పుడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా బాధ్యతలు నిర్వహించినారు. నిబద్ధతతో అంకితభావంతో విధులు నిర్వహించడంతో తన సర్వీస్ లో 12 సార్లు ఉత్తమ ఉద్యోగిగా, ఒకసారి డిజిపి క్యాష్ అవార్డును పొందినారు. 32 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించి శనివారం ఉద్యోగ విరమణ పొందినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అన్ని ఉద్యోగాల్లో కల్లా పోలీసు ఉద్యోగం చాలా ఒత్తిడితో కూడుకున్న దన్నారు. ప్రజలకు నేరుగా సేవలు అందించడం పోలీసు ఉద్యోగంలోనే జరుగుతుందనారు. అలాంటి ఉద్యోగంలో మనం చేరడం చాలా గొప్ప అదృష్టంగా భావించాలి. సుదీర్ఘ కాలం పాటు సేవలందిం చుటకు సహాయ సహకారాలు అందించిన వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పదవీ విరమణ తరువాత జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతూ, ఆరోగ్యం పై దృష్టి సారిస్తూ ఆహ్లాదకరంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు వెల్ఫేయిర్ ఆర్.ఐ డి.శ్రీనివాసరెడ్డి, పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తుకు బానిస కావొద్దు

**బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దు**

**యాంటి డ్రగ్స్‌పై అవగాహన సదస్సులో ఎమ్మెల్యే దామచర్ల**




ఒంగోలు, మేజర్‌న్యూస్ : యువత మత్తుకు బానిస కావొద్దని, బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ విద్యార్థులకు సూచించారు. నగరంలోని క్విస్ ఇంజనీరింగ్ కాలేజీలో అష్టోనా వారు అభినవ్ భారత్ పేరుతో ఏర్పాటు చేసిన యాంటి డ్రగ్స్ అవగాహన సదస్సులో దామచర్ల ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ సేవించడం వలన ఆరోగ్యం దెబ్బతింటుందని, యువతలో కూడా



చైతన్యం రావాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి, బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ, జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, క్విస్ కాలేజి చైర్మన్ కళ్యాణ్ చక్రవర్తి, మేయర్ సుజాత, అభినవ్ భారత్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే ఉగ్ర

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మిట్టపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఒక నరసింహారెడ్డి పాల్గొని వృద్ధులకు వికలాంగులకు పింఛన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటవ తారీకు ఆదివారం రావడంతో ఒకరోజు ముందుగానే 31 వ తేదీన 100శాతం పింఛన్ పంపిణీ కార్యక్రమానికి నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ముందు రోజే పంపిణీకి సిద్ధం చేయడమే జరిగిందని కూటమి ప్రభుత్వం పేదల పక్షపాతిని సూపర్ సిక్స్ పథకాలను త్వరలో ప్రారంభమవుతాయని అర్హత కలిగిన ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లలిత, సచివాలయం సిబ్బంది, మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతి, ఎంపీటీసీ సభ్యులకు ఉడుముల సుబ్బారెడ్డి, మండల ఉపాధ్యక్షులు శ్యామల చిన్న వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ అధ్యక్షులు, మాసెపోగు ఎర్రయ్య, గ్రామ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# సగిలేరు వాగు ప్రాంతం పరిశీలన

**- మున్సిపల్ కమిషనర్ వెంకట దాసు**

గిద్దలూరు, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని తరచూ వరదలు వస్తే సగిలేరు వాగు పొంగి గిద్దలూరు పట్టణంలోని కొంత భాగం ఇబ్బంది పడుతుందని గ్రహించి సగిలేరు వాగు ప్రాంతాన్ని మున్సిపల్ కమిషనర్ వెంకట దాసు తనిఖీ చేశారు.



# రాష్ట్రంలో కనిగిరికి 'మన టిడిపి యాప్'లో ప్రథమ స్థానం

**టిడిపి గెలుపులో సోషల్ మీడియా పాత్ర ఎనలేనిది**

**ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర**



కనిగిరి, మేజర్‌న్యూస్: మన టీడీపీ యాప్ ద్వారా కంటెంట్‌ను షేర్ చేయడంలో టాప్ పెర్ఫార్మర్‌గా నిలిచినందుకు అభినందనలు తెలియజేస్తూ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లు పంపించిన ప్రశంసా పత్రాలను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అందజేశారు. శనివారం స్థానిక అమరావతి గ్రౌండ్ లో కనిగిరి నియోజకవర్గంలో టీడీపి సోషల్ మీడియాకు విశేష సేవలందిస్తున్న 49 మందికి ప్రశంసా పత్రాలు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కూటమి సాధించిన చారిత్రాత్మకమైన విజయంలో సోషల్ మీడియా పాత్ర కీలకం అన్నారు. ఇందుకు గాను కృషి చేసిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఇదేవిధంగా కృషి చేయాలని కోరారు.

# రైజ్‌లో ముగిసిన హ్యూమనాయిడ్ రోబోట్ వర్క్‌షాప్






ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక వల్లూరు సమీపంలోని రైజ్ కృష్ణ సాయి గాంధీ గ్రూప్ అఫ్ ఇన్స్టిట్యూషన్ నందు ఇంజనీరింగ్ మూడవ, నాల్గవ సంవత్సరం చదువుతున్న సియస్‌ఇ, ఇసిఇ విభాగాలకు చెందిన విద్యార్థులకు గత మూడు రోజులుగా 'ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ హుమెనైడ్ రోబోట్' అను అంశంపై వర్క్‌షాప్ నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ శిద్దా భరత్ తెలియచేశారు. ఈ వర్క్‌షాప్‌కు శిక్షణ ఇచ్చేందుకు హైదరాబాద్‌కి చెందిన టిఎల్‌సి ఎడ్యుబోటిక్స్‌లో పనిచేస్తున్న పి.సురేంద్ర బాబు రైజ్ కళాశాలకు విచ్చేసి విద్యార్థులకు 'ఎఐ హూమనాయిడ్ రోబొట్స్' అనే అంశంతో పాటు అడ్వాన్స్డ్ పైథాన్‌లో వివిధ ప్యాకేజీలపై అవగాహన, హ్యూమోనైడ్ రోబోట్ మానవ కృత్రిమ మేధస్సుతో అత్యంత ఖచ్చితత్వంతో, వేగవంతంగా ఇవ్వబడిన పనిని పూర్తిచేస్తాయి అని, అంతే కాకుండా ఈ రోబోట్‌లు మెడిసిన్, బయోటెక్నాలజీ బయో మెకానిక్స్, కాగ్నటిక్ సైన్స్‌లో ఎక్కువగా ఉపయోగంలో ఉన్నట్లుగా తెలియ చేస్తూ, పూర్తి స్థాయి ఎఐ హూమనాయిడ్ రోబోట్స్ తయారు చేయడంలో శిక్షణ ఇచ్చినట్లు, విద్యార్థులు అడిగిన పలు సందేహాలకు రోబోట్ సమాదానాలు తెలియచేసినట్లు కళాశాల చైర్మన్ ఇస్కాల రంగమన్నారు తెలియచేశారు. రాగ చీఫ్ అడ్వైజర్ శిద్దా ప్రవల్లిక మాట్లాడుతూఈ వర్క్‌షాప్‌లో విద్యార్థులే శిక్షణ ద్వారా ఎఐ హూమనాయిడ్ రోబోట్స్ టీచర్‌ను విజయవంతంగా తయారు చేశారని, ఇలాంటి అడ్వాన్స్డ్ టెక్నాలజీపై శిక్షణ విద్యార్థులకు భారత దేశములోనే మొట్టమొదటి సారిగా రైజ్ కృష్ణ సాయి కళాశాలలో నిర్వహించటానికి బాధ్యత తీసుకోని విద్యార్థులకు శిక్షణ ఇప్పించి వారిని అభివృద్ధి చెందటానికి పునాది వేసినట్లు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెవి సుబ్రహ్మణ్యం, సిఎస్‌ఇ విభాగాధిపతి ప్రొఫసర్ పి.ఐజాక్ పాల్, ఇసిఇ విభాగాధిపతి ప్రొఫసర్ ఎస్.వి.రవికుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జోరు వానలో పింఛన్ల పంపిణి

**అవ్వాతాతల కళ్ళల్లో ఆనందమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

**ఒకరోజు ముందుగానే పింఛన్ల పంపిణీ చరిత్రలో ప్రథమం**

**దర్శి టిడిపి ఇంఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**



దర్శి, మేజర్‌న్యూస్: జోరు వానను సైతం లెక్కచేయకుండా దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పెన్షన్‌లు పంపిణి చేశారు. దర్శి పట్టణంలోని శివరాజ్ నగర్‌లో పింఛన్ల దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పంపిణి చేశారు. గొట్టిపాటి లక్ష్మితో పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు పాల్గొన్నారు. నెలలో ఒకటో తారీఖు ముందే ఇంటింటికి వెళ్లి పింఛన్ పంపిణీ చేయడమనేది దేశ చరిత్రలో ప్రథమం అని దర్శి టీడీపీ ఇంఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. పింఛన్ల పంపిణీ చేసే సమయంలో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందాన్ని చూస్తుంటే.. చాలా సంతోషంగా ఉందని ఆమె శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కుంభవృష్టిగా కురుస్తున్న భారీ వర్షాన్ని సైతం లెక్కచేయక వృద్ధులకు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు అండగా నిలిచిన కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆమె వెల్లడించారు. వర్షంలోనూ ప్రభుత్వ అధికార యంత్రాంగం పింఛన్లు పంపిణీ చేయడం, లబ్ధిదారులతో మాట్లాడడం అందరినీ ఆకర్షించిందన్నారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మీడియాతో మాట్లాడారు. ఈనెల 1న సెలవు కావడంతో ముందు రోజే పెన్షన్ల పంపిణీకి ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, లబ్ధిదారుల సంక్షేమం కోసం ఆలోచించే కూటమి ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మద్దిపాడు, మేజర్‌న్యూస్: ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముందస్తు చర్యల్లో భాగంగా శనివారం మండల ఎస్సై శివరామయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు ముఖ్యమైన పని ఉంటే తప్ప, అనవసరంగా బయట సంచరించరాదని అన్నారు. గ్రామాలలో ప్రజలు ప్రయాణం చేయనప్పుడు వాగులు,సఫతాలు కాలువలలో నీరు ఉదృతంగా ప్రవహించు సమయంలో నిర్లక్ష్యంగా దాటరాదని అన్నారు. మండల పరిధిలోని పెద్దకొత్తపల్లి గ్రామమునకు దగ్గర ఉన్న సప్టాను, గ్రోత్ సెంటర్ నుండి నాగులుప్పలపాడు వెళ్లే మార్గంలో గల వాగులను సప్టాలను ముందస్తు చర్యల్లో భాగంగా వారి సిబ్బందితో వెళ్లి పరిశీలించారు.



## సాగర్ కాలువలో స్నానం చేస్తూ యువకుడు గల్లంతు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన త్రిపురాంతకం సమీపంలో గల నాగార్జునసాగర్ కుడి ప్రధాన కాలువలో స్నానం చేసేందుకు వెళ్లిన ఒక యువకుడు ప్రమాదవశాత్తు కాలు జారి కాలువలో కొట్టుకుపోయాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇతను రాజస్థాన్ చెందిన కృష్ణ అనే వ్యక్తి త్రిపురాంతంలో పని చేసుకుంటూ ఉద్యోగం చేస్తున్నాడని స్నానానికి వెళ్లి కాలువలో గల్లంతయినట్లు పోలీసులు తెలిపారు. అతని కోసం పోలీసులు కాలువలో గాలింపు చర్యలు ప్రారంభించారు.



## జోరు వర్షంలోనూ పింఛన్ల పంపిణీ

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: జోరు వర్షంలో కూడా కనిగిరి శాసన సభ్యులు పెద్దలు డా.ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాలు మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమంలో మండలం లోని తమ్మినేనిపల్లి, మొగల్లూరు, గోకులం, వెలిగండ్ల, మరపగుంట్ల, కె.ఎన్.పురం తదితర గ్రామాల్లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి దొడ్డా వెంకట సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ విభాగం అధికార ప్రతినిధి గోన ప్రతాప్ కుమార్, మండల తెలుగు యువత అధ్యక్షులు కర్ణాటి భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుంకరి కృష్ణయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జోరు వానలో ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీ కార్యక్రమం

పొదిలి,మేజర్‌న్యూస్: సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం రావడంతో ముందస్తుగా 31వ తేదీ ఎన్టీఆర్ బరోసా పింఛన్లు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారులను అదేశించారు.ఆ మేరకు మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు శనివారం సచివాలయ సిబ్బంది జోరు వానలో ఎన్టీర్ భరోసా పించన్లను లబ్దిదారులకు అందజేశారు.దీంతో మండలంలోని పించన్‌దారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.పించన్ పంపిణీ కార్యక్రమంలో మండల,పట్టణ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

చీరాల, మేజర్‌న్యూస్: భారీ వర్షాల కారణంగా ప్రజలందరూ కూడా చాలా అప్రమత్తంగా ఉండాలి.గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకొని రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఈపురుపాలెం ఎస్సై శివకుమార్, వారి సిబ్బంది అందరితో కలిసి లోతట్టు ప్రాంతాల ప్రజలకు అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా వాడరేవు, రామాపురం మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అన్నారు. మీ విలువైన పడవలు, వలలు, వస్తువులను



లోతట్టు ప్రాంతాల నుంచి మెరక ప్రదేశాలకు చేర్చుకోవాలన్నారు. మత్స్యకారులు ఈ మూడు రోజులు చాలా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. భారీ వర్షాల కారణంగా సముద్రంలో అలలు బాగా ఎగిసిపడుతున్నాయి అన్నారు. పర్యాటకులు ఎవరు సముద్ర తీరమునకు రావద్దని, ప్రజలందరూ కూడా చాలా అప్రమత్తంగా ఉండాలని, ప్రజలందరూ పోలీస్ వారికి సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తల సెక్టార్ సమావేశం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అంగన్వాడీ కార్యకర్తల సెక్టార్ సమావేశం శనివారం మండలకేంద్రమైన సియస్ పురం పట్టణంలోని స్థానికఎంపిడిఓ సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కృపవరం



ముందుగా అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని నెలవారీ నివేదికలు రికార్డులు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో లబ్ధిదారులకు పిల్లలకు నిర్ణీత సమయంలో తప్పనిసరిగా పోషణ పదార్థాలు అందించాలని అదేవిధంగా అంగన్వాడీ కార్యకర్తలు సిబ్బంది సమయపాలన పాటించి రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ప్రజారోగ్యం శుభ్రత పరిశుభ్రత విషయంలో గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించాలని అంగన్వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిల్లల ఎత్తుబరువులు తప్పనిసరిగా చూడాలని గర్భవతులకు బాలింతలకు శక్తివంతమైన ఆహారం తీసుకునే విధంగా తగుజాగ్రత్తలు సూచించాలని విధులపట్ల నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్రీయ పోషన్ మహా 2024 యాప్ ప్రతిఒక్కరు నమోదు చేసుకుని యాప్ వినియోగంపై అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో మొక్కలు నాటారు. ఈ సమావేశంలో అంగన్వాడీ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలి

హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: మండలంలో గత రెండు రోజుల నుండి వీడకుండా భారీగా వర్షాలు కురుస్తున్నాయి. ప్రభు త్వాలు అప్రమత్తంగా ఉండి పరిస్థి తిని గమనిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. ఇక ఇటువంటి భారీ వర్షాల సమయంలో చిన్న పిల్లల పట్ల తల్లితండ్రులు చాలా అప్రమత్తంగా, జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉందని పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్




మంద్రు రమేష్ బాబు అన్నారు. చిన్న పిల్లలను ఎటువంటి పరిస్థితులలోనూ మ్యాన్ హెల్స్ దగ్గర లేకుండా జాగ్రత్త పడాలని ఇంటి దగ్గర్లోనే చిన్న చిన్న కాలువలు మురికి గుంతలు చెరువులు వద్దకు వెళ్లకుండా చూడాలని పిల్లలు వర్షంలో ఆడుకోవాలని ఎంత మారం చేసినా బయటకు అనుమతించవద్దని తెలిపారు. వర్షాలు ముగిసే వరకు తల్లిదండ్రులు పిల్లల పట్ల ఎప్పటికప్పుడు నిరంతరం పర్యవేక్షణ చేపడుతూ ఉండాలని తెలిపారు. పిల్లలను కరెంట్ స్థంబాలు వద్దకు వెళ్లకుండా చూడాలని చిన్న పిల్లలను కరెంటు వస్తువుల దగ్గరకు రాకుండా చూసుకోవాలని సూచించారు.

## పచ్చదనంకు ప్రతిఒక్కరూ మొక్కలు పెంచాలి

సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గ్రామాల్లో పచ్చదనం కనిపించే విధంగా ప్రతిఒక్కరు తమ ఇంటి పరిసరాలలో రహదారుల వెంబడి మొక్కలు నాటి సంరక్షించి పెంచాలని పలువురు అన్నారు. శనివారం మండలంలోని ఆనికాళ్ళపల్లె ప్రాధమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం నందు వైద్య



సిబ్బంది, పాఠశాల సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది గ్రామస్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని మొక్కలు పెంచడం వలన వాతావరణంలో కాలుష్యాన్ని నివారించి సకాలంలో వర్షాలు కురుస్తాయని అంతేకాకుండా పర్యావరణాన్ని కాపాడగలమని అన్నారు. అదేవిధంగా గ్రామాలు పచ్చనిచెట్లతో ఆహ్లాదకరంగా అందంగా ఉంటాయని మంచి ఆరోగ్యాన్ని ఇస్తాయని పచ్చదనం పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యతగా గుర్తించి మొక్కలు పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి, అంగన్వాడీ కార్యకర్త షేక్ షహనాజ్, ఉపాధ్యాయురాలు ఆలేఖ్య, వైద్యసిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీలో కూటమి ప్రభుత్వం రికార్డు

### తెలుగుయువత వెంకటరెడ్డి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఒకటవ తేది కంటే ముందురోజు పింఛన్లు పంపిణీచేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రికార్డు సాధించినట్లు మండల తెలుగుయువత ప్రధాన



కార్యదర్శి చెరుకుపల్లె వెంకటరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీలో స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు పింఛన్ లబ్దిదాదారులకు నగదు అందజేసి అనంతరం పలువురు మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదప్రజలకు వరం అని అంతేకాకుండా ఉద్యోగులను ఇబ్బంది పెట్టకుండా ఒకటవతేది ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేయడం సరికొత్త రికార్డు అని రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం టీడీపీ జనసేన బిజెపి కూటమి ప్రభుత్వంతో సాధ్యమని నిరూపించినట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లె వెంకటరెడ్డి, స్థానిక టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, పింఛన్ లబ్దిదాదారులు పాల్గొన్నారు.

## వర్షాలకు అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: రెండు రోజులుగా కురుస్తున్న తుఫాను వర్షానికి మండలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసేందుకు ప్రభుత్వ ఆదేశానుసారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో తహసిల్దార్ శ్రీనివాస్ సమావేశం




నిర్వహించారు. ఈ సమావేశంలో మండల ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చిన వెంటనే ఆ సమస్యకు సంబంధిత శాఖ అధికారులు అందుబాటులో ఉండి సహాయ చర్యలు తీసుకునే విధంగా తాసిల్దార్ శ్రీనివాస్ అధికారులకు సూచించారు. ఈ సమావేశానికి పోలీసు మండల ప్రజా పరిషత్ విద్యుత్ శాఖ ఆరోగ్య శాఖ నీటిపారుదల శాఖ వ్యవసాయ శాఖ జాతీయ ఉపాధి హామీ పథకం అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించి ప్రజలకు ఏ ఇబ్బంది కలగకుండా ఏ సమస్య వచ్చిన అందుబాటులో ఉండి ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని తహ సిల్దార్ శ్రీనివాస్ కోరారు. ఈ సమావేశానికి ఎంపీడీవో వరప్రసాద్ ఈవో పిఆర్‌డి మురళీమోహన్, ఎస్ఐ శివ బసవరాజ్, ఏపీఓ కృపమ్మ, విఆర్‌ఓ శివలింగయ్యల పాటు పలు శాఖల అధికారులు సమావేశంలో తీసుకోవలసిన సహాయక చర్యలపై సమావేశానికి హాజరయ్యారు.

# వర్షంలోనూ ఆగని పెన్షన్లు

### లబ్ధిదారులకు పింఛన్లు అందచేసిన శాసనసభ్యులు కొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం చీరాల నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు ఎంఎం కొండయ్య అధ్యక్షతన పెన్షన్ల పంపిణీ పండగ వాతావరణంలా కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ భారీ వర్షాలు సైతం లెక్కచేయకుండా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఒకరోజు ముందుగానే పెన్షన్లను అందిస్తున్న ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీనే అని అన్నారు. ఒకటో తారీఖున ఇవ్వవలసిన పెన్షన్లు ఆరోజు ఆదివారం వచ్చింది కాబట్టి ఒక రోజు ముందే పెన్షన్ ఇవ్వడానికి ప్రజాప్రతినిధులైన మేము, అలాగే అధికారులు అందరూ కలిసి ప్రజల దగ్గరకు వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశామన్నారు. చాలామంది



వృద్ధులు, వికలాంగులు, అనేక రకాల జబ్బులు ఉన్నవాళ్లు దాదాపు 24 రకాల పెన్షన్లు ఉంటే ఆ పెన్షన్ దారులంతా ఇబ్బంది పడతారని ముందుగానే పెన్షన్ ఇవ్వడం జరిగిందన్నారు. చీరాల నియోజకవర్గంలో అభివృద్ధి విషయానికి వస్తే వాడరేవులో ఫిషింగ్ హార్బర్, నాయన పల్లిలో చేనేత పార్క్,అలాగే టూరిజం ముఖ్యంగా కుందేరు కు డిపిఆర్ తయారు చేస్తున్నామన్నారు. పెద్ద ఎత్తున చీరాల అభివృద్ధి జరుగుతుందన్నారు.ఇది ఒక్క ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఒకరోజు ముందుగానే పింఛన్ పంపిణీపై లబ్ధిదారుల్లో ఆనందం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: దేశ చరిత్రలో ఎన్నడు లేని విధంగా పెన్షన్ పంపిణీ విధానం ఒకరోజు ముందుగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వైపాలెం ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు దోర్నాల టిడిపి మండల అధ్యక్షుడు ఏరువ మల్లికార్జున్రెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, చంటి, దొడ్డ శేషాద్రి, ఈదర మల్లయ్య, మైనార్టీ నాయకులు షేక్ మంజూరు, కూటమి నాయకుడు జోరు వానను లెక్కచేయకుండా నేను సైతం అంటూ సచివాలయ అధికారులు అధికారులతో కలిసి ఫించన్ పంపిణి కార్యక్రమంలో పెన్షన్ లబ్ధిదారులకు ఉదయం ఆరు గంటలకే నేరుగా ఇంటి వద్దకే వెళ్లి పింఛను పంపిణీ చేస్తున్నారు.



## దోర్నాల పంచాయతీలో పింఛన్ల పంపిణీ

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడురి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు దోర్నాల పంచాయతీలోని అస్సాన్ బాదు గ్రామంలో ఒంగోలు పార్లమెంటు టి.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పించన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ఒంటేరు రమణయ్య, ఈదర చిన్న కోటయ్య, యలకపాటి చెంచయ్య, ఒంటేరు గంగరాజు, ఒంటేరు చిన్న రోశయ్య, తదితరులు పాల్గొన్నారు.



## జోరు వర్షంలో పింఛన్ల పంపిణీ

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకార్యక్రమం పెద్ద దోర్నాలలో ఆరు గంటలకె వృద్ధులకు వికలాంగులకు పెన్షన్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపి మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జున్రెడ్డి, రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి, జనసేన అధ్యక్షులు కేతి వెంకట మురళి, ఎస్సీ సెల్ నాయకులు చంటి, టీడీపి ముఖ్య నాయకులు, పెద్దలు, సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ కొర్ర లక్ష్మి నాయక్, పంచాయతీ సెక్రెటరీ మోహన్ రావు, సచివాలయం సిబ్బంది అందించడం జరిగింది. ప్రతి నెల ఒకటో తారీఖున ఇచ్చే పెన్షన్లు ఆదివారం వస్తున్న కారణంగా ఒకరోజు ముందుగానే ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పిన మాట ప్రకారం గానే ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. జోరుగా వర్షాలు కురుస్తున్న కూడా వర్షాల సైతం లెక్కచేయకుండా వృద్ధులకు ఒంటరి మహిళలకు డయాలసిస్ పేషెంట్లకు ప్రతి ఒక్కరికి ప్రతి ఇంటికి వెళ్లి పింఛన్లు ఇవ్వడం జరిగింది.

# లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం నియోజకవర్గంలోని రామచంద్ర కోట గ్రామంలోవర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణి ఉదయం 7 గంటలకే పింఛన్‌ను ఆ గ్రామంలో ఎరిక్షన్ బాబు ప్రతిఇంటింటికి వెళ్లి పంపిణి చేశారు. దోర్నాల మండలం లోని రామచంద్రకోట గ్రామంలో ఒకరోజుముందస్తుగా ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లను యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఉదయం 7 గంటలకే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి పింఛన్ దారులకు పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు డి.ఎల్.డి.ఓ, ఎం.డి.ఓ ఎం.నాసర్ రెడ్డి, టిడిపి అధ్యక్షుడు ఏరువా మల్లికార్జున్రెడ్డి, రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి, చంటి, దొడ్డ శేషాద్రి, ఈదర మల్లయ్య, కూటమి నాయకులు పాల్గొన్నారు.





## నేత్రదానంపై అవగాహన



గిద్దలూరు, మేజర్‌న్యూస్: శుక్రవారం గిద్దలూరు పట్టణంలోని రాజు పారామెడికల్ కళాశాల యందు 39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయబడినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కంటి వైద్య నిపుణులు డాక్టర్ జి.కె.మోహన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ నేత్రదాన అవగాహన కార్యక్రమం ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు 15 రోజులపాటు నిర్వహిస్తామని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశంలో దాదాపు 15శాతం మంది అంధత్వంతో బాధపడుతున్నారు. వీరిలో దాదాపు 2 మిలియన్ల వరకు కార్నియల్ బ్లైండ్నెస్ అనగా నల్లగుడ్డు అంధత్వముతో బాధపడుతున్నారు. వీరిలో ముఖ్యంగా 8 లక్షల మంది చిన్నారులు కార్నియల్ అంధత్వంతో ఇబ్బంది పడుతున్నారు. ప్రతి ఒక్కరూ తమ ప్రధాన కర్తవ్యంగా భావించి మరణాంతరము తమ నేత్రాలను దానం చేసినచో నల్లగుడ్డు అందత్వంతో బాధపడుతున్న వారికి తిరిగి మరల కంటిచూపును ప్రసాదించవచ్చునని తెలిపారు. నేత్రదానము చేయదలచిన వారు వెంటనే వైద్య ఆరోగ్య శాఖకు గాని 104, 108, 1919 గాని సమాచారము తెలియచేయాలన్నారు. కంటి వ్యాధులు రాకుండా ఉండాలంటే ఆకుపచ్చని ఆకుకూరలు, కూరగాయలు మంచి పోషకాహార విలువలు కలిగిన ఆహరపదార్థాలను ఆహారంగా తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఈనెల 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు డా.జీ.కె.మోహన్ రెడ్డి కంటి ఆసుపత్రి యందు బి.పి, షుగర్ వ్యాధిగ్రస్తులకు వేయి రూపాయలు విలువగల కంటి స్కానింగ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించబడును. 96 మంది విద్యార్థినీ విద్యార్థుల చేత నేత్రదాన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కె.రాజు, శివశంకర్, రాజేష్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీలో మండల టిడిపి నాయకులు

సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి రాష్ట్రాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు మండల టీడీపీ ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, సీనియర్ నాయకులు బొబ్బూరిరమేష్,రేనాటి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండలకేంద్రమైన సిఎస్ పురం పంచాయతీలో యన్టీఆర్ సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పింఛన్లు అందించి అనంతరం మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను ఒకరోజు ముందుగానే ఇంటివద్దకు వచ్చి అందించిన ఘనత ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా ప్రజాప్రభుత్వ పాలనకు ప్రజాసంక్షేమానికి నిదర్శనం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అని అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో దేశానికి ఆదర్శంగా అభివృద్ధి చేసి టిడిపి కూటమి ప్రభుత్వం నిలబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి శ్రీనివాసులు, బొబ్బూరి రమేష్, ఆర్.వెంకటేశ్వర్లు, సచివాలయ సంక్షేమ సహాయకులు టి.రవీంద్ర, స్థానిక టిడిపి బిజెపి, జనసేన, నాయకులు కార్యకర్తలు, పింఛను లబ్ధిదారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## అన్నవరం గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు

### సూర్య కథనానికి స్పందన

పొదిలి,మేజర్‌న్యూస్: మండలంలోని అన్నవరం గ్రామంలో పారిశుధ్యం పడకేసింది అనే నేటి దినపత్రిక సూర్య దిన పత్రికలో వెలుబడిన శీర్షికకు అధికారులు ఎట్ట కేలకు స్పందించారు.ప్రభుత్వ వైద్య అధికారి సూచనల మేరకు శనివారం ఏఎన్‌ఎంలు,ఆశా వర్కర్లు,పంచాయతీ కార్మికులు స్పందించి జోరు వానలో కూడా కాల్వల్లో ఎబెట్ ద్రావణాన్ని పిచికారి చేశారు.అలాగేఇంటింటికి తిరిగి పరిసరాల్లో తొట్లలో నిల్వ ఉంచిన నీటిని పార వేశారు.ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమలు ఉత్పత్తి కాకుండా ఇంటి పరిసరాల్లో నిల్వ ఉన్న వస్తువులను తొలగించాలని సూచించారు.దోమలు కుట్ట కుండా ప్రతి ఒక్కరు ప్రత్యేకంగా దోమ తెరలు వినియోగించాలని చెప్పారు.







## వర్షంతో పంటలకు జీవకళ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో, మంచి వర్షపాతం నమోదైందని, తీవ్ర వేడి వాతావరణ, ఎత్తు గాలుల ప్రభావం తగ్గి, భూమి చల్లబడి, పంట పైర్లకు జీవం పోసిందని మండల వ్యవసాయధికారి బి.ప్రసాదరావు తెలిపారు. జూన్, జూలై, ఆగస్టు నెలలకు సాధారణ వర్షపాతం 262.మి.మీ కాగా 233.8 మి.మీ వర్షం 19 రోజుల పాటు కురిసింది. కొద్దిపాటి లోటు ఉన్నప్పటికి ఇప్పుడు కురుస్తున్న వర్షాలకు వేసిన పంటలకు, రైతులు నాట బోవుచున్న వరి నాట్లుకు, మొక్కజొన్న తదితర పంటలకు అనువుగా మారిందని ఎఓ తెలిపారు.



## పెన్షన్ పంపిణీలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం పెన్షన్‌ల పంపిణీలో తగ్గే ప్రసక్తే లేదంటుంది. సెప్టెంబర్ ఒకటవ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పెన్షన్ల పంపిణీ చేపట్టింది. ఓవైపు ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నప్పటికీ పెన్షన్‌ల పంపిణీలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొంటున్నారు. మండలంలోని మాధవరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమంలోఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. అలాగే తూర్పు గంగవరం గ్రామంలో జిల్లా వాణిజ్య విభాగ కార్యదర్శి నేరెళ్ల కిషోర్ గుప్త గ్రామ రెవిన్యూ అధికారి రాఘవ రెడ్డితో కలిపి ఓ వైపు వర్షం కురుస్తున్నప్పటికీ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి ఆదేశాలతో మండలంలోని అన్ని గ్రామాల్లో నాయకులు, అధికారులు పెన్షన్ పంపిణీ చేశారు.



## విద్యార్థునులచే ప్రతిజ్ఞ చేయించిన హెచ్‌ఎం ఉమామహేశ్వరి

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు అన్ని పాఠశాలల్లో జరుగు స్వచ్ఛత పఖ్వాడ కార్యక్రమాల్లో భాగంగా శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం ఎం.ఉమామహేశ్వరి విద్యార్థునుల చేత ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం నిర్వహణ 15 రోజులలో కాలక్రమ పట్టిక మేరకు పాఠశాలలలో పలు కార్యక్రమాలను నిర్వహిస్తారని ఇది అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమని హెచ్‌ఎం ఉమా మహేశ్వరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం ఇన్చార్జులు వజ్రాల మాధవి లత, రజిని, నాగవేణి, విజయలక్ష్మి, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు ఒంగోలుకు మాగుంట రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నేడు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒంగోలు నగరానికి రానున్నట్లు కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆదివారం సాయంత్రం 5గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 6 ఒంగోలులో జరుగు స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. 7 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 2వ తేదీన ఉదయం 8 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10కి ఒంగోలులో కాపు కళ్యాణ మంటపంలో ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా బాల నాగేంద్రం నిర్వహించు రక్తదాన శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు దామచర్ల జనార్దన్‌రావుతో కలసి పాల్గొంటారు. 11కిఒంగోలులో డి.ఆర్.ఆర్. మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా షేక్ రియాజ్ నిర్వహించు మెగా రక్తదాన శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమంలో దామచర్ల జనార్దన్ రావుతో కలసి పాల్గొంటారు. మధ్యాహ్నం 1 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.





# ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రానివ్వం

**భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**ఒంగోలులో పలు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే దామచర్ల**

ఒంగోలు, మేజర్‌న్యూస్: భారీ వర్షాలు పడుతున్న క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ సూచించారు. శనివారం మున్సిపల్ అధికారులతో కలిసి ఒంగోలులోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. డ్రైన్లు పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ అకాల వర్షాలతో ఒంగోలు నగరంలో డ్రైనేజీలు ఉధృతంగా మారాయి, ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించినట్లు తెలియజేశారు.

లోతట్టు ప్రాంతాల వారిని సుర క్షిత ప్రదేశాలకు తరలించాలని అధికారులను, టీడీపీ నాయకులను ఆదేశించారు. ఈ మేరకు ఒంగోలు నగరంలో అవసరం మేరకు సహాయ చర్యలు కొనసాగుతున్నాయని ప్రజలకు తెలియ జేశారు. కూటమి నాయకులతో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ సిబ్బంది అప్రమ త్తంగా ఉండి వరద బాధితులకు విస్తృతంగా సేవలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, ఒంగోలు మేయర్ సుజాత, కమీషనర్ వెంకటేశ్వర్లురావు, ఒంగోలు నగర టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# భారీవర్షాలకు అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

**లోతట్టు ప్రాంతాల ప్రజలకు పునరావాసం కల్పించాలి**

**తుఫాన్ షెల్టర్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా**





కొత్తపట్నం, ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లావ్యాప్తంగా విస్తృతంగా వర్షాలు కురుస్తున్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఆదేశించారు. శనివారం ఆమె కొత్తపట్నం మండలంలో పర్యటించారు. స్థానిక పరిస్థితిని, మోటుమాల, కె.పల్లెపాలెం గ్రామాల్లోని తుఫాను షెల్టర్ కేంద్రాలను పరిశీలించారు. అవసరమైతే లోతట్టు ప్రాంతాలలోని ప్రజలకు పునరావాసం కల్పించేలా తుఫాను షెల్టరు కేంద్రాలను శుభ్రం చేసి జనరేటర్లను అందుబాటులో పెట్టుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరిక చేసినందున జిల్లా యంత్రాంగం కూడా అప్రమత్తంగా ఉండాలని ఆమె స్పష్టం చేశారు. పరిస్థితిని గమనిస్తూ ఉండాలని, ఎలాంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, పిల్లలు, గర్భిణుల సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఆర్.డి.ఓ. సుబ్బారెడ్డి, ఎం.పి.డి.ఓ. సుజాత, తహశీల్దార్ మధుసూదన్, ఇతర అధికారులు ఉన్నారు.

**కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్...**

భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 24 గంటలూ పనిచేసేలా ప్రత్యేక కంట్రోల్ రూమ్ను శనివారం ఏర్పాటు చేశారు. సోమవారం వరకు ఇది అందుబాటులో ఉంటుంది. రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ, మత్స్య, ఆర్అండ్‌బి, విద్యుత్, పశు సంవర్ధక, వైద్య శాఖల ఉద్యోగులు ఇందులో పనిచేస్తారు. వర్షాల వల్ల ఏమైనా ఇబ్బందులు తలెత్తితే ప్రజలు 1077 టోల్ ఫ్రీ నెంబరుకు తెలియజేయవచ్చని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ తెలిపారు. కంట్రోల్ రూములో పనిచేసే సిబ్బంది ఈ సమస్యను నమోదు చేసుకుని సంబంధితశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఆయా శాఖల మధ్య సమన్వయం, సత్వరమే సమస్య పరిష్కారం కోసం కంట్రోల్ రూమును ఏర్పాటు చేసినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు.

# విధులకు సక్రమంగా హాజరు కాకుంటే చర్యలు

**ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర**





కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులు విధులకు సక్రమంగా హాజరు కాకుంటే ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హెచ్చరించారు. మండలంలోని గురవాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సచివాలయాలను శనివారం తనిఖీ చేసి హాజరు పట్టీలను పరిశీలించారు. రోగులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైద్యశాలలో డాక్టర్ సెలవు పెట్టి ఉండడాన్ని గమనించారు. ఒకరు డిప్యూటీ డిఎమ్‌హెచ్‌ఓగా విధులు నిర్వహిస్తూ విధులకు హాజరు కాకపోగా మరొకరు సెలవు పెట్టి ఉండడంతో రోగులకు వైద్య సేవలు ఎవరందిస్తారని మండిపడ్డారు. వైద్యశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని సిబ్బందికి తెలిపారు. సచివాలయంలో సిబ్బంది లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. మరలా ఇలాంటివి పునరావృతం అయితే సహించేది లేదని హెచ్చరించారు.

**ఆర్వో ప్లాంటు ఏర్పాటు అభినందనీయం: ఎమ్మెల్యే ఉగ్ర**

గురవాజీపేట ఎస్సీ కాలనీలో నాదెళ్ల తిరుపతిరావు ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటును ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సీ కాలనీలో సురక్షిత త్రాగునీరు అందించేందుకు ఆర్వో ప్లాంటు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గ్రామాభివృద్ధికి పాటుపడుతున్న నాదెళ్ల తిరుపతిరావు ను అభినందించారు. ఆర్థికంగా స్థిరపడిన వారు తిరుపతి రావును ఆదర్శంగా తీసుకొని గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలన్నారు. అనంతరం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, నాయకులు ఎమ్ చెంచిరెడ్డి, గాయం తిరుపతిరెడ్డి, నాదెళ్ల తిరుపతిరావు తదితరులు ఉన్నారు.

# ఎన్డీయే మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వం

**ఒక రోజు ముందుగానే లబ్ధిదారులకు పింఛన్లు అందచేత**

**జోరు వానలోనూ పింఛన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ముత్తుముల**





గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు సామాజిక పింఛన్లు పంపిణీ చేయటం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వంతోనే సాధ్యమైందని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు.

ప్రతీ నెల 1వ తేదీన పంపిణీ చేస్తున్న పింఛన్ల ఆదివారం సెలవు దినం కావటంతో ఒక రోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించటంతో, శనివారం ఉదయం జోరు వానలోనూ గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి గిద్దలూరు పట్టణంలోని 9వ వార్డులో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేయటం జరిగిందన్నారు. ప్రజలకు మంచి చేసే ప్రభుత్వాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జ్ బెల్లంకొండ సాయి బాబు, గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, కమిషనర్ డి.వెంకటదాసు, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేషా వలి, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వలస కూలీలకు ఉచిత భోజన సదుపాయం



దర్శి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీలోని శివరాజ్ నగర్‌లో బ్రతుకుతెరువు కోసం వలసలు వచ్చి, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వంట కూడా చేసుకోలేని పరిస్థితిలో ఉన్న వలస కూలీల విషయం తెలుసు కున్న దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డా.గొట్టిపాటి లక్ష్మి వారికి భోజన సదుపాయం కల్పించారు. పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అనంతరం శివరాజ్ నగర్ వెళ్లి వలస కూలీల వద్దకు వెళ్లి డా.లక్ష్మి వారికి భోజనం ప్యాకెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాపారావు, దర్శిలోని వివిద హోదాల్లో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## వనం-మనంలో మొక్కలు నాటిన ఎరిక్షన్ బాబు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని దూపాడు సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కాలేజీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనం మనం కార్యక్రమంలో ఎర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గం అధికార ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మండల పార్టీ నాయకులతో విద్యార్థులతో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాడుపడాలని ఆయన అన్నారు నేడు మనం నాటిన మొక్కలు రానున్న తరానికి ప్రతి మనిషికి ప్రాణవాయువుగా ఉండటమే కాకుండా నీడనిచ్చి ఎంతో మేలు చేకూరుస్తుందని ఆయన అన్నారు. నేటి తరం విద్యార్థులు మంచిగా చదివి రానున్న తరానికి మార్గదర్శకులుగా ఎదిగే విధంగా ఉండాలని అదేవిధంగా నేడు ప్రభుత్వం చేపట్టిన వనం మనం కార్యక్రమం ద్వారా మనం నాటిన మొక్కలు రానున్న తరాలకు మంచి ప్రాణవాయువు నుంచి ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి మంచి చేకూరుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మేకల వలరాజు, మండల సీనియర్ నాయకులు ఆళ్ల నాస రరెడ్డి, మాజీ సర్పంచులు దేవినేని చలమయ్య, కటికి ఏడుకొండలు, ప్రిన్సిపాల్ మధురవాణి, పాఠశాల విద్యార్థులతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



## బాదుర్ల స్వామిని దర్శించుకున్న ఎస్‌టిఆర్

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రామాయ పల్లి గ్రామంలో వెలసియున్న కడప బాదుర్ల స్వామి వారి 41వ రోజు పండగను శుక్రవారం రాత్రి ముక్కు వెంకటేశ్వర రెడ్డి బ్రదర్స్, గ్రామస్తులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమంతునిపాడు మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, దిరిశనం వెంకటేశ్వర్ రెడ్డి, గరటయ్య, చీకటి వెంకటసుబ్బయ్య, దేవిరెడ్డి రాజారామిరెడ్డి పాల్గొని బాదుర్ల స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# జోరు వానలో గొట్టిపాటి లక్ష్మి పర్యటన

దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో ప్రజా ప్రతినిధులుగా పనిచేసిన వాళ్ళు వర్షంలో తిరిగి ప్రజలు సమస్యలు తెలుసుకొని పరిష్కరించింది లేదని, గొట్టిపాటి లక్ష్మి మహిళా అయి కూడా సమస్యలు తెలుసుకొని పరిష్కరించడంతోపాటు వలస కూలిలకు భోజనం సదుపాయాలు ఏర్పాటు చేయడం గొట్టిపాటి లక్ష్మిని పలువురు అభినందనలు తెలుపుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వం దర్శి పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థని పట్టించుకోక పోవటంతో ఎక్కడి నీరు అక్కడే ఆగి రోడ్ల పైకి వచ్చి ప్రజానీకానికి తీవ్ర అంతరాయం కలిగేది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వర్షభావ పరిస్థులను ముందుగానే గ్రహించి దర్శి నగర పంచాయతీ మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ అధికారులతో మాట్లాడి ఒక నెల ముందే గడియార స్థంభం వద్ద నుండి పొదిలి రోడ్డు, కురిచేడు రోడ్డు, అద్దంకి రోడ్డులలో గల




డ్రైనేజిలో పూడిక తీసే దాక చర్యలు తీసుకోవటంతో దర్శిలో మెయిన్ డ్రైనేజి లో ఎక్కడా ఇబ్బందిలేకుండా సాఫిగా వాటర్ పోతున్నాయి. నెల రోజుల ముందుగానే పంచాయతీ సిబ్బందిని అలర్ట్ చేసి డ్రైబేజి పూడిక తీయించిన గొట్టిపాటి లక్ష్మికి దర్శి ప్రజానికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## జోరు వానలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అన్ని గ్రామాలలో శనివారం అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, క్లస్టర్ ఇన్చార్జీలు, కార్యకర్తలు, అభిమానులు, జోరు వానలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఒక రోజే ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందించాలన్న ఆశయంతో సచివాలయ ఉద్యోగులతో కలసి ఉదయం 6 గంటలకే పింఛన్ల పంపిణీ కార్యక్రమం మొదలుపెట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి అడకస్వాములు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు పంపిణీలో భాగంగా మండల పరిధిలోని వెల్లంపల్లి గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు, మద్దిపాడు గ్రామ పార్టీ అధ్యక్షులతో కలిసి పింఛన్ల పంపిణీ చేశారు. ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ కార్యక్రమం జరపటం శుభ పరిణామని లబ్ధిదారులు ఆనందం తెలుపుతున్నారు.



## వెదుళ్లచెరువులో పింఛన్ల పంపిణీ

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వెదుళ్లచెరువు గ్రామంలో శనివారం సచివాలయ సిబ్బందితో కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ బీరం వెంకటేశ్వర రెడ్డి, తెలుగు దేశం పార్టీ నాయకులు రెడ్డెం నారాయణరెడ్డి, సంపతి రాజగోపాల్, రెడ్డం వెంకటేశ్వర రెడ్డి, అన్నబోయిన వెంకటేశ్వర్లు, ముక్కు వెంకట నారాయణ రెడ్డి, తగరం యేసు, తగరం అంకయ్య తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు పింఛన్ల నగదు పంపిణీ

పామూరు, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను గ్రామ సచివాలయ అధికారులతో కలిపి మండల పరిధిలోని గ్రామాల్లో టిడిపి నేతలు పించన్ లబ్ధిదారులకు రూ.4వేలు పంపిణీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు నేతృత్వంలో మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం పింఛన్లు పంపిణీ చేశారు.

### వర్షాల అత్యవసర సహాయం, సమాచారం కోసం

## కంట్రోల్ రూమ్ ఏర్పాటు



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: తుఫాన్ కారణంగా యర్రగొండపాలెం మండలంలో అత్యవసర సహాయం, సమాచారం కోసం తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తహసీల్దార్ హరిబాబు తెలిపారు. తుఫాను కారణంగా భారీ వర్షాలు, వేగవంతమైన గాలులు వీచే ప్రమాదం ఉన్నది. సదరు కారణముల రీత్యా యర్రగొండపాలెం మండలంలోని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పాత మిద్దెలు పాడుబడిన కట్టడాలు క్రింద నివశించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వాగులు వంకలు పొంగిపోతున్నందున ప్రస్తుతం వాటిని దాటే ప్రయత్నం చేయరాదని, సదరు విషయములపై మండలంలోని గ్రామ రెవిన్యూ అధికారులు అందరూ గ్రామాలలో 24 గంటలు అందుబాటులో ఉంటారని తెలియజేశారు. మండల కేంద్రం నందు కంట్రోల్ రూము ఏర్పాటు చేసామన్నారు. తుఫాను వల్ల ఎలాంటి ఇబ్బందులు కలిగిన యెడల చరవాణి నెం- 93988 18629ను సంప్రదిచాలని తహసీల్దార్ హరిబాబు తెలిపారు.

## పింఛన్ల పంపిణీలో భైరవకోన మాజీచైర్మన్ వెంకటరామరాజు



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఒక్కరోజు ముందుగానే చేసిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమం శనివారం మండలంలోని అంబవరం గ్రామపంచాయతీలో మాజీసర్పంచ్, భైరవకోన ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ గుంటిమడుగు వెంకటరామరాజు అధ్వర్యంలో సచివాలయ సిబ్బంది,నాయకులు చేపట్టారు. ఈసందర్భంగా గ్రామపంచాయతీలో పింఛన్ లబ్ధిదారుల ఇండ్లవద్దకు వెళ్లి పింఛన్ల నగదు అందించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు అందులో భాగంగా ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీమేరకు పింఛన్ వెయ్యిరూపాయలు పెంచి లబ్దిదాదారులకు అందించి అంతేకాకుండా ఒకరోజు ముందుగా పింఛన్లు పంపిణీ చేయడం టీడీపీ కూటమి ప్రభుత్వ ప్రజాసంక్షేమ పారదర్శక పాలనకు నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా పలువురికి పింఛన్ నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో జి.వి.రామరాజు, పలువురు నాయకులు, సచివాలయ సిబ్బంది, పింఛన్ దారులు పాల్గొన్నారు.

## పాఠశాలలోకి చేరిన వర్షపు నీరు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని మద్దిపాడు గ్రామంలో బీసీ కాలనీలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలోకి వర్షపు నీరు చేరింది. గత రెండు రోజుల నుంచి వస్తున్నటువంటి వర్షానికి వర్షపు నీరు తరగతి గదుల్లోనికి, స్కూలు ఆవరణలోకి చేరి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తీవ్ర ఇబ్బందులు గురిచేస్తుంది. నాడు-నేడు అంటూ ఆర్భాటంగా ప్రచారం చేసుకున్న గత ముఖ్యమంత్రి, అప్పటి అధికారులకు మా కాలనీ పాఠశాలను ఎందుకు పరిగణలోకి తీసుకోలేదు అర్థం కావటం లేదు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి మా కాలనీ పాఠశాలకు కనీస మౌలిక సదుపాయాలను ఏర్పరచాలని కోరుకుంటున్నామని స్థానికులు తెలిపారు.

## భారీ వర్షంలోనూ పెన్షన్లు పంపిణీ



కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని కాశిరెడ్డి కాలనీ, కనిగిరి మండలం గానుగపెంట, గురవాజిపేట గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి టీడీపి శ్రేణులతో కలిసి పంపిణీ చేశారు. జోరుగా వర్షాలు కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్క చేయకుండా గొడుగులు వేసుకొని పెన్షన్లు శనివారం పంపిణీ చేశారు. అవ్వా తాతలకు, అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందించడం సంతోషకరంగా ఉందని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. సెప్టెంబర్ 1 ఆదివారం సెలవు దినం కావడంతో ఉద్యోగులకు ఇబ్బంది కలిగించకుండా సీఎం చంద్రబాబు ముందు చూపుతో 31వ తారీకున పెన్షన్ ఇచ్చే ఆలోచన చేయడం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కమీషనర్ టివి రంగారావు, పట్టణ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, నాయకులు గాయం తిరుపతిరెడ్డి, ఎమ్.చెంచిరెడ్డి, షరీఫ్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి గ్లోరి యానెట్ సౌపాటి



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు రాష్ట్రములో ఎడతెరుపు లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని ఏదయినా అత్యవసరపరిస్థితి లో మాత్రమే బయటకు రావాలని, చెట్లక్రింద నిలబడవద్దు అని, విద్యుత్ స్తంభాలను తాకరాదు, వైర్లకు దూరంగా ఉండండి అని, ఈ పరిస్థితిలో నిత్యావసర సరుకులు రెండురోజులకు సరిపడా ఉంచుకోవాలని, పిల్లలను బయటకు రానివ్వద్దు అని, ఎలాంటి నష్టం జరుగకుండా మనమే జాగ్రత్తగా ఉండాలి అని, ఈ విషయమై స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తూ పరిశీలిస్తున్నారు. విద్యుత్ అధికారులు, సిబ్బంది వారి కృషిని అభినందిస్తూ విద్యుత్ సరఫరా నిరంతరం వుండెలగా చూడాలని కోరారు.

## పిట్టలవానిపాలెం లో నీటితో నిండి పోయిన పంట పొలాలు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని నీటితో నిండి పోయిన పంట పొలాలు. చెరువు లను తలపిస్తున్న పంట పొలాలు చూసి రైతన్న గుండె జారి పోతుంది. మొన్నటి వరకు నీరు లేక ఎండిన పంట పొలాలు. నేడు వద్దన్నా నీటితో ముంపుకి గురయిన పంట పొలాలు. సంబంధిత అధికారులు ఆదుకోవాలి అని వేడుకొంటున్న రైతన్నలు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం-లోతట్టు ప్రాంతాలు జలమయం







భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు భారీగా చేరుకుంది.అలాగే మండల వ్యాప్తంగా సాగుచేసిన వరి పొలాలు ఆదిలోనే ముంపుకు గురయ్యాయి.కష్టించే చెమటోర్చి పుడమి తల్లిని నమ్మి "వెద" పైరును సాగు చేశామని ప్రకృతి కన్నెర్ర జేసీ విలయతాండవం చేయ డంతో వేసి న వెదపైరు, నాటిననారు ఉప యోగపడదే మోనని రైతాంగం ఆందోళనచెందు తున్నా రు.కృష్ణ నది పరివాహ లంక గ్రామాలు కూడా కృష్ణ బ్యారేజ్ నుండి అధికారులు దిగువకు విడుదల చేసిన వరద నీటి ప్రవాహం ఏ సమయంలో ముంపుకు గురి చేస్తుందో నని భయాందోళన చెందుతున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా పల్లపు ప్రాంతాలలోని గృహాలలో వర్షపు నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తుఫాన్ తీరం దాటేకొద్ది ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని ఎటువంటి వైపరీత్యాన్ని చవిచూడాల్సి వస్తుందోనని ప్రజలు, రైతులు,ఆందోళన చెందుచున్నారు.

# అనుమానాస్పద స్థితిలో మహిళ మృతదేహం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని శ్రీశైలం అటవీ ప్రాంతంలో అనుమానాస్పద స్థితిలో గుర్తుతెలియని మహిళ మృతదేహం వెలుగు చూసింది. ఈ క్రమంలో ఎర్రగొండపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రావు,పెద్ద దోర్నాల ఇంచార్జ్ సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ కథనం మేరకు గత శుక్రవారం రాత్రిచిన్నారుట్ల గిరిజన గూడెం లోనికి వెళ్లి అన్నం అడిగి పెట్టించుకుని ఆరగించిన మహిళ చిన్నారుట్ల గూడెంలోనే రాత్రి బస చేసి శనివారం ఉదయానికి మృతి చెందినట్లు ఎర్రగొండపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రావు, పెద్దదోర్నాల ఇంచార్జ్ సబ్ ఇన్స్పెక్టర్ పెద్దారవీడు ఎస్సై అనిల్ కుమార్ పేర్కొన్నారు. మృతురాలి వయసు సుమారు 75 సంవత్సరాలు వయసు కలిగి ఉండవచ్చునని, మృతురాలు యాచకురాలు అయి ఉండవచ్చునని అనుమానం వ్యక్తం చేసిన దోర్నాల ఇంచార్జ్ ఎస్సై అనిల్ కుమార్, ఈ క్రమంలో మృతురాలు మరణించిన ప్రదేశానికి ఎర్రగొండపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రావు, ఇన్చార్జి ఎస్ఐ అనిల్ కుమార్, పోలీస్ సిబ్బంది అటవీ ప్రాంతంలోని మహిళ మృతదేహాన్ని పరిశీలించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి శవ పరీక్ష నిమిత్తం మార్కాపురం ఏరియా వైద్యశాలకు తరలించారు. పెద్ద దోర్నాల ఇంచార్జ్ ఎస్సై అనిల్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# వాగును తలిపిస్తున్న ప్రధాన రహదారులు

- సైడ్ కాలవలో పూడిక తీయకపోవడం వల్ల రోడ్డుపైకి వర్షపు నీరు మురుగు నీరు
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులు గ్రామ ప్రజలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: దర్శి-చీమకుర్తి వెళ్లే ప్రధాన రహదారి తూర్పు గంగవరం గ్రామంలో సైడ్ డ్రైనేజీ పూడికతీత పనులు చేపట్టకపోవడంతో వర్షానికి ప్రధాన రహదారిపై నీరు నిలబడి వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన రహదారిపై వర్షపు నీరు మురికి నీళ్లు నిలబడడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో అనేక సార్లు పంచాయతీ అధికారులు దృష్టికి గ్రామ ప్రజలు విన్నవించుకున్న పట్టించుకోకపోవడం సైడ్ కాలవలు పూడిక తీత పనులు చేపట్టకపోవడం వలన ఇబ్బందులకు గురవుతున్నామని గ్రామ ప్రజలు తెలుపుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి ప్రధాన రహదారి వెంబడి ఉన్న సైడ్ కాలవలోని పూడికతీత పనులు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# 27వ రోజుకు చేరిన శ్రావణమాస పూజలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: శ్రావణమాస పర్వదినాల సందర్భంగా 27వ రోజైన శనివారం పారాయణ కార్యక్ర మం బూర్లె విజయకుమార్-ధర్మపత్ని రోజారాణి దంప తుల గృహములో భక్తిశ్రద్ధలతో జరిగిందని శుక్రవారో త్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూర్లె అరుణ కుమారి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవుడు తన ధర్మాన్ని మరిచిపోకూడదని అరుణ కుమారి అన్నారు. ఏ వ్యక్తి అయినా తన స్వార్థం కొరకు పదిమందిని ఇబ్బంది కలిగించటం ధర్మం కాదని,తాను ఇబ్బందిపడిన పదిమంది కోసం తపన కలిగిన వాడు, భగవంతుని అనుగ్రహాన్ని పొందగలు గుతాడని పేర్కొన్నారు. లోకములో తన సంస్కృతిని సాంప్రదాయాన్ని ధర్మాన్ని అనుసరించేవాడు తన జన్మను సార్థకత చేసుకోగలుగుతాడన్నారు. ధర్మో రక్షతి రక్షితః ఈ పూజా కార్యక్రమంలో బూర్లె సుగుణవతి,కన్యక, స్వరూపారాణి, గృహలక్ష్మి,హేమలత, బూరెల ధనలక్ష్మి,ఆత్మూరి సునీత, మద్దుల నలిని,శ్రీవాణి,సూర్యప్రభ,శశికళ మరియు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## జోరువానలో పెన్షన్ పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ ఆదేశానుసారం జోరు వానను లెక్కచేయకుండా నేను సైతం అంటూ అధికారులతో కలిసి ఫిం చన్ పంపిణి కార్యక్రమంలో నల్లమోతు వారిపాలెం గ్రామ ఉప సర్పంచ్ మర్రి ఆశ అశోక్ చక్రవర్తి, టీడీపీ నాయకులు మాడ శ్రీనివాసరావు,టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు మునిపల్లి చిన్న ,జనసేనా గ్రామపార్టి అధ్యక్షుడు గరగంటి శ్రీనివాసరావు, మర్రి భావన్నారాయణ తదితరులు పాల్గొని పంపిణీ చేశారు. పెన్షన్లు వానను కూడా లెక్కచేయకుండా ఒక్క రోజు ముందు ఇచ్చిన ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని టీడీపీ నాయకులు మాడా శ్రీనివాసరావు,మర్రి అశోక్ చక్రవర్తి తెలియజేశారు.

## పేరలిలో పునరావాస కేంద్రం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: వాయు గుండం ప్రభావంతో ఎడతెరిపి లేని వర్షాల వల్ల కర్లపాలెం మండలం పేరలి గ్రామం లోతట్టు ప్రాంతంలోని యనాదులకు పేరలి హైస్కూల్ లో పునరావాసం ఏర్పాటు చేశారు. వసతులపై తహాశీల్దార్ వెంకటరత్నం ,టీడీపీ మండల అధ్యక్షు లు ఏపూరి భూపతిరావు వారికి కల్పి స్తున్న వసతులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో విజయరాజు,బుల్లియ్య తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో జరిగిన షూటింగ్ లో ఆంధ్రా యువకుడి విజయ భేరి

- తాత పేరు నిలబెట్టిన మనుమడు
- షూటింగ్ విభాగం లో స్వర్ణం, కాంస్యం పథకాలు కైవసం
- ఛందోలు గ్రామానికి వన్నె తెచ్చిన గ్రామీణ క్రీడాకారుడు
- ఛందోలు గన్ పంతులి మనుమడు ఫైసల్ నియాజి



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ఛందోలు గ్రామం అంటే ఆధ్యాత్మిక త, రాజకీయం,దేశ రక్షణ అనేక రంగాలలో మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్న వారికి పుణ్య భూమి గా ఉంది. దేశ రక్షణలో ఎందరో మంచి పేరు తీసుకువచ్చి ఛందోలు అంటే దేశంలో సైనికులకు పుట్టిన ఇల్లుగా మారింది.ఈ అధ్యాయం ఇలా ఉంటే ఇప్పుడు క్రీడల్లో కూడా మేమున్నాం అంటూ ఛందోలు వాసులు తమ సత్తాచాటుతున్నారు. అటు ఎందరికో విద్యను అందిస్తూ, పేదలకు సేవ చేస్తున్న గన్ పంతులు ఆయన కుమారులు పలువురు కి ఆదర్శం గా నిలుస్తున్నారు. ఈ క్రమంలో గన్ పంతులు పేరు నిలబెడుతూ ఆయన మనుమడు హైద రాబాద్ లో ని జి ఎఫ్ సి నందు జరిగిన 24 వ షూటింగ్ పోటీల్లో విజ య ఢంకా మోగించా రు.25 మీటర్ల పిస్టల్ విభా గంలో ప్రథమ బహుమతి,10 మీటర్ల విభాగంలో కాంస్య పథకాలు గెలుచుకుని ఔరా అనిపించారు. గెలుచుకున్న బహుమతులని శనివారం నాడువిజయవాడలో రెవెన్యూ ప్రత్యేక చీఫ్ సెక్రటరీ సిసోడియా చేతుల మీదుగా అందు కున్నారు. ఈ యువకుడు గతంలో కూడా23 వ షూటింగ్ పోటీల్లో బంగారు పతకం,రజిత పథకాలు కూడా సాధించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా యువకులు క్రీడల్లో రణించటం ఎంతో మంచి శుభ పరిణామం అని పలువురు రాజకీయ ప్రముఖులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

# ప్రశంసా పత్రాలు అందజేత

పామూరు, మేజర్‌న్యూస్: మన టిడిపి యాప్ ద్వారా పార్టీ కంటెంటును ప్రజల్లోకి తీసుకువెళ్లి టాప్ స్కోర్‌లో నిలిచిన టిడిపి కుటుంబ సభ్యులకు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రశంసా పత్రాలను అందజేశారు. టిడిపి అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పంపించిన ప్రశంసా పత్రాలను శనివారం సాయంత్రం కనిగిరి టిడిపి కార్యాలయంలో టిడిపి యాప్ ద్వారా చురుకుగా పాల్గొని ప్రజల్లోకి తీసుకెళ్లిన కుటుంబ సభ్యులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు మన టిడిపి యాప్ గౌరవాన్ని ఇచ్చిందన్నారు. ఎమ్మెల్యే



డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ మండల సీనియర్ నాయకులు పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), మన్నం రమణయ్య, పోకా నాయుడు, షేక్ కాజా రంతుల్లా, కమ్మ బాలకృష్ణ, గద్దె వెంకటేశ్వర్లు, పత్తు మస్తాన్‌లు ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

## మండలంలో 89 శాతం పెన్షన్లు పంపిణీ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: వర్షంలోనూ మొదటి రోజు శనివారం చీమకుర్తి మున్సిపాలిటీ పరిధిలో 89 శాతం పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందని ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ పోతురాజు తెలిపారు. చీమకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిది సచివాలయాల పరిధిలో మొత్తం పెన్షన్లు 2627 ఉండగా, మొదటిరోజు 2332 పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందని, ఇంకా 295 పెన్షన్ దారులకు పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉంటుందని ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ పోతురాజు తెలిపారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ




పామూరు, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను గ్రామ సచివాలయ అధికారులతో కలిపి మండల పరిధిలోని గ్రామాల్లో టిడిపి నేతలు పింఛన్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు నేతృత్వంలో మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం పింఛన్లు పంపిణీ చేశారు.

## మండలంలో 90 శాతం పింఛన్లు పంపిణీ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో శనివారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ సుమారు 90శాతంకు పైగా లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు ఎంపిడిఓ రామచంద్రరావు తెలిపారు. శనివారం మండలం లోని సచివాలయంల పరిధిలో పలు గ్రామాల్లో సచివా లయ సిబ్బంది పింఛన్ల పంపిణీని ఎంపిడిఓ, ఇఒపీఆర్డీ సుందరరామయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా మండ లంలో అన్నిసచివాలయాల పరిధిలో సిబ్బంది ఉదయం ఆరు గంటల నుండి కేటాయించిన సెక్టార్ పరిధిలో లబ్ధి దాదారుల ఇండ్లవద్దకు వెళ్లి నాయకుల సమక్షంలో పిం ఛన్ అందజేసినట్లు అదేవిధంగా సాయం త్రానికి సుమా రు 90శాతంపైగా పింఛన్లు అందించినట్లు ఎంపి డిఓ తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని అరివే ముల పంచాయతీలో పలువురు లబ్ధిదారులకు ఎంపిడిఓ రామచంద్రరావు, ఇఒపీఆర్డీ సుందరరామయ్య పింఛన్లు అందజేశారు.

## వాగులో చిక్కుకున్న భక్తులు

- ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ఆదేశంతో అప్రమత్తమైన పోలీసు, రెవెన్యూ సిబ్బంది
- ట్రాక్టర్ల సహాయంతో సురక్షితంగా ఒడ్డుకు చేరిన భక్తులు



రాచర్ల, మేజర్‌న్యూస్: మండలంలోని నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయం వద్ద నల్లమల ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు వరద నీరు చేరుకొని స్వామిని దర్శించుకోవడానికి వెళ్లిన 40 మంది భక్తులు వరదనీరు లో చిక్కుకున్న విషయాన్ని తెలిసిన వెంటనే గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పోలీసు, రెవెన్యూ సిబ్బందిని అప్రమత్తం చేసి అక్కడికి పంపించి భక్తులను సురక్షితం గా ట్రాక్టర్ల సహాయంతో బయటకు తీసుకురావడం జరిగింది. నియోజకవర్గంలో గుండ్లకమ్మ వాగు, జం పలేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకొని రాకపోకలు కొనసాగించాలని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ప్రజలకు తెలియజేశారు.

## సంజీవరెడ్డి ఉద్యోగ విరమణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: పట్టణంలోని సౌత్ బైపాస్ రోడ్‌లో ఆస్థానా ఫంక్షన్ హాల్‌లో ఈఈ సంజీవరెడ్డి రిటైర్మెంట్ ఫంక్షన్ జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఆయనతోటి పని చేసిన సహోద్యోగులు, మిత్రులు కుటుంబ సభ్యులు అధికారులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్య క్షులుగా సుధీర్ వ్యవహరించారు. కార్యక్రమం నిడారంబ రంగా ఆస్థాన ఫంక్షన్ హాల్‌లో నిర్వహించడం జరిగింది. మిత్రులందరూ సంజీవరెడ్డి ఇఇగా ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్‌కు చేసిన సేవలను కొనియాడటం జరిగింది. స్నేహశీలి మంచి ఆఫీసరు అని తోటి ఉద్యోగులు స్నేహితులు వివరించారు. ఈ సందర్భంగా ఒంగోలు పట్టణ ఫోటోగ్రాఫర్స్ అసోసి యేషన్ గౌరవాధ్యక్షులు జెమినీ శ్రీనివాస్ ఇఇ దంపతు లను శాలువాతో సత్కరించి బొకే అందజేసి అభినందనలు



తెలియజేశారు. ఈ రిటైర్మెంట్ జీవితాన్ని మంచి పనులకు మిగతా ఉద్యోగస్తులకు సహాయ సహకారాలు అందిస్తూ మంచి కార్యక్రమాలు చేస్తూ శేష జీవితాన్ని గడపాలని కోరడం జరిగింది.

## ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల పంపిణీ



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ లో బాగంగా ముఖ్య మంత్రి చంద్రబాబు ఆశయం,స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశానుసారంశనివారం నాడు పిట్టల వానిపాలెం మండలం సంగుపాలెం గ్రామంలో డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి, మండల తెలుగుమహిళా అధ్యక్షురాలు సచివాలయ సిబ్బందితో కలసి పింఛను మొత్తాన్ని అర్హులకు ఇంటింటికి వెళ్లి అందచేయటమైనది. ఈ సందర్భంగా మాట్లాడుతూ విధినిర్వహణలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండాముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం, శాసనసభ్యులు నరేంద్ర వర్మ ప్రణాళిక కోసం విధులు నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బందిని అభినందిస్తూ, ఇదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతిఒక్క రికి అందేవిధంగా చూడాలి అని తెలి పారు. ఈ సందర్భంగా పింఛన్ దారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వర్షంలో కూడా ఆగని పెన్షన్ పంపిణీ

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: వాయుగుండం ప్రభావంతో ఏర్పడిన అల్పపీడనం శనివారం తెల్లవారుజాము నుంచి ఏడ తడప లేకుండా కురుస్తున్న భారీ వర్షం మరోవైపు ప్రభుత్వం ఒకటవ తేదీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం శనివారం శ్రీకారం చుట్టారు శనివారం ఎంపీడీవో కే. జలజాక్షి మండల పరిధిలోని వావిలేటిపాడు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పంపిణీ కార్యక్రమం సందర్శించారు. ఈ గ్రామంలో 271 మంది పెన్షన్ దారులు అందరికీ అందేలా చూడాల్సిన బాధ్యత ఉందని సచివాల సిబ్బందికి సూచించారు. ఈ గ్రామంలో నూరు శాతం పెన్షన్ పంపిణీ పూర్తి అయినట్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ ఎంపీడీవోకు వివరించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా



పెన్షన్లు పంపిణీ చేపట్టిన వావిలేటిపాడు సచివాలయ సిబ్బందిని ఎంపీడీవో ప్రత్యేకంగా అభినందించారు.

## ఎన్‌సిసి బి సర్టిఫికెట్ పరీక్షలో జార్జి విద్యార్థుల ప్రతిభ

మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్‌సిసి యూనిట్ విద్యార్థులు 34 ఆంధ్రా బెటాలియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్సిసి బి సర్టిఫికెట్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనపరిచినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు తెలియజేశారు. ఎన్సిసి ఏఎన్ఓ కెప్టెన్ అనిల్ నేతృత్వంలోని కళాశాల ఎన్సిసి యూనిట్‌లోని మొత్తం 16 మంది ఎన్సిసి కాడెట్స్ బి సర్టిఫికెట్ సాధించారు. వీరిలో 10 మంది ఏ గ్రేడ్ సాధించినట్లు వారు తెలిపారు. ఆంధ్రా బెటాలియన్ అధికారులు జేసీ ఇందిరజిత సింగ్, పిఐ స్టాఫ్ సుధీర్‌లు బి సర్టిఫికెట్‌లు అందజేశారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల టెక్నికల్ అడ్వైజర్, మాజీ మంత్రి డాక్టర్ ఆది మూలపు సురేష్, కార్యదర్శి ఆదిమూలపు విశాల్ ప్రతిభ కనబరిచిన ఎన్సిసి కాడెట్స్‌ను అభినందించారు. ప్రిన్సిపాల్




డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, ఎన్సిసి ఏఎన్ఓ కెప్టెన్ అనీల్ వివిధ విభాగాధిపతులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందితోపాటు ఎన్సిసి కాడెట్స్ పాల్గొన్నారు.

## తహశీల్దార్‌గా జనార్ధన్ బాధ్యతలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల తహసిల్దార్‌గా బి.జనార్ధన్ శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు ఇతను నెల్లూరు జిల్లా కందుకూరు మండలం డిప్యూటీ తాసిల్దార్‌గా విధులను చేపడు తూ పదోన్నతి పొంది తహసిల్దార్ మం డలంకు రావడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మండలంలో రెవెన్యూ సమస్యలపై పరిష్కారంకు విధులు చేపడతాన్నారు. అనంతరం రెవెన్యూ కార్యాలయ సిబ్బ ంది పుష్పగుచ్చాలతో స్వాగతం పలి కారు. వీరితోపాటు డిప్యూటీ తాసిల్దార్ అరుణ, ఆర్ఐ రమణయ్య ఏఎస్ఓ సుబ్రహ్మ ణ్యం పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన బాపట్ల ఆర్డీఓ రవీంద్ర డి.ఎస్.పి

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలను ఖాజీపాలెం పంచాయతీ పరిధిలోని మండేవారి పాలెం శివారు ఎస్టీ కాలనీలో ఉన్నటువంటి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వారికి అన్ని విధాల ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందిస్తామని ఆర్డీఓ గంధం రవీంద్ర డి.ఎస్.పి ఎంఆర్ఓ మరియు ఎంపీడీవో గ్రామ సర్పంచ్ కుంటం అనుష ప్రసన్న రాజు వారికి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. అవసరమైతే రెవెన్యూ డిపార్ట్మెంట్ వారి సహకారంతో శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు.



# భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ




ఒంగోలు, మేజర్‌న్యూస్ : భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచించారు. జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా పోలీసు శాఖ ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సర్వసన్నద్ధమైందని, ప్రత్యేక బలగాలతో బందోబస్తు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయమని జిల్లా ఎస్పీ గారు అన్నారు. సహాయక చర్యల్లో పాల్గొనే బృందాలకు అవసరమైన లైటింగ్ సామాగ్రి, లైఫ్ జాకెట్లు, సహాయచర్యలు నిమిత్తం తాళ్లు,బ్యాటన్లు, జేసీబీ మొదలగు సామగ్రి సంసిద్ధంగా ఉంచారు. నదులు, వాగులు, వంకల పరివాహక ప్రాంతాల్లో ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైన ప్రాంతాల్లో సహాయక శిబిరాలు, పునరావాస కేంద్రాలు గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. సముద్ర తీరం వెంబడి నివసిస్తున్న ప్రజలు పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు సూచించిన విధంగా ఆయా ప్రాంతాలను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు లేక తుఫాన్ షెల్టర్ కు వెళ్ళాలని సూచించారు. చెరువులు, కాలువలకు గండి పడే అవకాశం ఉన్న ప్రాంతాల్లో పోలీసు అధికారులు పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ఇతర శాఖల సమన్వయంతో తగిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. నదులు, వాగులు, వంకలు, చెరువుల్లో ఈత కొట్టేందుకు వెళ్లడం ప్రమాదకరమని, దయచేసి ఎవ్వరూ వీటి ప్రవాహక ప్రాంతాలకు వెళ్లి ప్రమాదం కొనితెచ్చుకోవద్దని ఎస్.పి విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం కొరకు డయల్ 112 కి, పోలీస్ వాట్సాప్ నెంబర్ 9121102266 సంబంధిత స్థానిక పోలీసు అధికారులకు సమాచారమివ్వాలని జిల్లాఎస్పీ కోరారు.

**వాగు వద్ద చిక్కుకున్న వారిని రక్షించిన పోలీసులు.**

రాచర్ల మండలం, నెమలిగుండం రంగనాయక స్వామి ఆలయం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు వద్ద 30 మంది భక్తులు చిక్కుకున్నట్లు జిల్లా ఎస్పీకి సమాచారం అందిన వెంటనే పోలీసు అధికారులకు పలు ఆదేశాలను జారీచేయగా త్వరితగతిన ఘటనా స్థలానికి చేరుకొని విధినిర్వహణలో ధైర్యంగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షంలో చిక్కుకున్న వారిని సురక్షితంగా బయటకు తీసుకొనివచ్చారు.

## సబార్డినేటర్ కనకారావు ఉద్యోగ విరమణ








ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్‌లో సుధీర్ఘకాలం ఆఫీస్ సబార్డినేటర్‌గా పని చేసి పదవీ విరమణ సన్మాన సభ నగరంలోని ఐఎంఏ హాల్లో డా. సుబ్బారెడ్డి అధ్యక్షతన డా. వేణుగోపాలరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపి వైద్య విధాన పరిషత్ విశ్రాంతి కమిషనర్ డా. పి.దుర్గా ప్రసాద్‌రావు, మాజీ జిల్లా సమన్వయకర్త డా. ఎస్.ఎన్ మూర్తి, ప్రస్తుత జిల్లా సమన్వయకర్త కుమార్, ఏపి ఎన్జీవో మాజీ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, ఎన్జీవో జిల్లా అధ్యక్షులు కె. శరత్ బాబు, రాష్ట్ర నాలుగువ తరగతి ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు కోయ కోటేశ్వరరావు, డా. సూరిబాబు, డా. శ్రీనివాసరావు, డా. సుమయాఖాన్, డా. ఇంద్రాణి, డా. సునీత, జిల్లాలోని వివిధ వైద్య విధాన పరిషత్ ఆసుప్రతుల సూపరిండెంట్‌లు, సిబ్బంది, బంధుమిత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ తన వద్ద సుధీర్ఘకాలం ఆఫీస్ సబార్డినేట్‌గా పని చేసిన కనకారావు కలకాలం ఆయురారోగ్యములతో సిరిసంపదలతో తులతూగాలని ఆకాంక్షించారు. ప్రస్తుత జిల్లా సమన్వయకర్త డా. శేషుకుమార్, డా. గోపాలరెడ్డిలు మాట్లాడుతూ వివిధ పనుల మీద జిల్లా కార్యాలయానికి వచ్చిన ఏపియుయుపి సిబ్బందికి, అధికారులకు మధ్య వారధిగా కనకారావు తమ విలువైన సేవలందించారని కొనియాడారు. డా. సుబ్బారెడ్డి మాట్లాడుతూ తాను ఇన్‌చార్జ్‌గా, జిల్లా సమన్వయకర్తగా చేసిన కాలంలో కనకారావు సమయపాలన, అధికారుల పట్ల విధేయత వెరిసి కనకారావు ఉత్తమ విలువలున్న, అంకిత భావం కల్గిన వ్యక్తిగా వారి సేవలను కొనియాడారు.

## పింఛన్ పంపిణీలో ఎరిక్షన్ బాబు



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని సర్వాయపాలెం గ్రామంలో శనివారం ముందస్తుగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లను యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి పింఛన్ దారులకు పింఛన్లను పంపిణీ చేశారు. అదేవిధంగా పెన్షన్ దారుల యోగ క్షేమలా గురించి అడిగి తెలుకున్నారు. లబ్ధిదారులతో మాట్లాడి పింఛన్లు అందుతున్న తీరు గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, టిడిపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సీఐ, ఎస్సైలను కలిసిన మండల టీడీపీ నాయకులు



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: ఇటీవల నూతనంగా బాధ్యతలు తీసుకున్న యర్రగొండపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రావు, ఎస్సై చౌడయ్యలను మర్యాదపూర్వకంగా కలిసిన యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు మండల టీడీపీ నాయకులు పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి, రాష్ట్ర ఎస్టిసెల్ నాయకులు, సర్పంచ్ మంత్రు నాయక్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, టీడీపీ సీనియర్ నాయకులు తోట మహేష్ నాయుడు, కొత్తమాసు సుబ్రహ్మణ్యం, దొంతా వెంకట్రావు గౌడ్, పాలడుగు వెంకట కోటయ్య, కొత్త భాస్కర్, షేక్ వలి, మాగులూరి వెంకటేశ్వర్లు, గోపాల్ నాయక్ తదితరులు కలిశారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారిణి డాక్టర్ ప్రియర్ష నంద కోరారు. కనిగిరి డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ సృజన ఆదేశాల మేరకు పట్టణంలోని దేవాంగ నగర్ నందు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ప్రియర్షానంద మాట్లాడుతూ వర్షాకాలంలో వాతావరణ మార్పులు వలన డెంగ్యూ, మలేరియా, అతిసారా, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాకాలంలో ప్రభలే వ్యాధులు వ్యాప్తిని అరికట్టేందుకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన ప్రాముఖ్యత ఎంతైనా ఉందన్నారు. పిల్లలకు అస్వస్థత వచ్చిన వెంటనే తల్లిదండ్రులు వైద్యశాలకు తీసుకురావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఉమామహేశ్వరరావు, మలేరియా అధికారి రామాంజనేయులు, సచివాలయం హెల్త్ సెక్రటరీ లక్ష్మి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## మొక్కలతోనే ప్రకృతి పదిలం: వి.సి.ప్రొఫెసర్ మూర్తి

### – వనం, మనంలో రిజిస్ట్రార్ హరిబాబు –

ఒంగోలు, మేజర్‌న్యూస్ : చెట్లను పెంచడం ద్వారా ప్రజలకు ఎంతగానో మేలు జరుగుతుందని, ఇందుకోసం ప్రతి ఒక్కరూ తప్పకుండా కనీసం ఒక్క మొక్క అయినా నాటవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి అన్నారు. శనివారం ఉదయం ఆంధ్ర కేసరి యూనివర్శిటీ పరిపాలనా భవనం వద్ద ఏ.కే.యూ. ఎన్.ఎస్.ఎస్.కో ఆర్డినేటర్ డాక్టర్ మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్ ఆద్వర్యంలో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఉప కులపతి ప్రొఫెసర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు, ఏ.కే.యూ. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి రాజ మోహన్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వి.సి.ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ మొక్కలు మానవాళికి ఎన్నో ప్రయోజనాలను అందిస్తాయని, అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఎంతగానో కాపాడుతాయని, మేఘాలను ఆకర్షించడం ద్వారా వర్షాలను సైతం కురిపిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్, ఎన్.ఎస్.ఎస్.కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్, సి.డి.సి. డీన్ డాక్టర్ జి.సోమశేఖర, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మలా మణితో బాటు కాంట్రాక్టు అధ్యాపకులు, అతిథి అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 2న వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించండి : మధుసూదన్ యాదవ్



కందుకూరు, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని మాజీ ఎమ్మెల్యే, కందుకూరు నియోజకవర్గ సమన్వయకర్త బుర్రా మధుసూదన్ యాదవ్ శనివారం పిలుపునిచ్చారు. ఈ నెల 2వ తేదీ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపిటీసీలు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించాలని ఆయన కోరారు.

## సీపిఎస్ రద్దుకు నేడు ఏపిటిఎఫ్ నిరసన

కనిగిరి, మేజర్‌న్యూస్: ఉద్యోగుల నుండి నెలవారి ఎలాంటి చందా వసూలు చేయని పాత పెన్షన్ విధానమే తమ లక్ష్యమని, ప్రభుత్వం వెంటనే సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ ఒకటవ తేదీన ఉదయం పది గంటలకు సిపిఎస్‌కు వ్యతిరేకంగా కనిగిరి తహసిల్దార్ కార్యాలయం వద్ద జరిగే నిరసన కార్యక్రమానికి ఉపాధ్యాయులు విరివిగా పాల్గొని, మన హక్కుల కోసం పోరాడాలని ఏపీటీఎఫ్ కనిగిరి మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏ.హజరత్ రెడ్డి, దండే శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిలర్ పి.రాజ్ కుమార్ తెలియజేశారు. సెప్టెంబర్ ఒకటవ తేదీ ఉద్యోగస్తులకు చీకటి రోజు అని, అందుకే ఒకటవ తేదీని సిపిఎస్ వ్యతిరేక దినంగా పాటిస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టనున్న యుపిఎస్ విధానాన్ని కూడా ఉపసంహరించుకోవాలని వారు కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయులు పాత పెన్షన్ కోసం మాత్రమే ఎదురుచూస్తున్నారని వారు తెలిపారు. అందువలన కనిగిరిలో జరిగే నిరసన కార్యక్రమానికి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, ఉద్యోగస్తులు విరివిగా పాల్గొని పెద్ద ఎత్తున నిరసన తెలియజేయాలని వారు పిలుపునిచ్చారు.